
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
20
బుధవారం 2 ఆగస్టు 2017



నల్లవాగు ఆధునికీకరణ పనులు హుళక్కేనా?



నల్లవాగు మత్తడి

- రూ.19 కోట్ల కార్యాచరణ ఫలించేనా?
- ఏళ్ల నుంచి ఆధునికీకరణ కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలు
- ఎగువ ప్రాంతాల నుంచి వచ్చి చేరిన ఇసుక మేట
- పనులు చేపట్టేందుకు ప్రభుత్వ చర్యలు శూన్యమేనా?

వివరాలు 2లో..

హరితహారానికి వర్షం దెబ్బ

8

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం



ఎండిపోయిన మొక్క

నాటేందుకు తెచ్చిన మొక్కలు

మొక్కలు నాటేందుకు తీసిన గుంత

కామారెడ్డి డంపింగ్ యార్డులో ఎండ తీవ్రతకు ఎండిపోయిన హరితహారం మొక్కలు

- కొన్ని రోజులుగా జాడ లేని వర్షం
- జిల్లాలో నెలకొంటున్న వర్షాభావ పరిస్థితులు
- హరితహారంపై తీవ్ర ప్రభావం
- ఎండిపోతున్న నాటిన మొక్కలు..
- వర్షాలు లేక మరికొన్ని చోట్ల గుంతలు తవ్వి వదిలేసిన వైనం
- జిల్లాలో ఇప్పటి వరకు 86లక్షల మొక్కలు నాటిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

జిల్లాలో వర్షాలు మొహం చాటేశాయి. సీజన్ మొదట్లో వర్షాలు బాగానే కురిశాయి. దీంతో మూడో విడత హరితహారానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతూ వచ్చారు. కానీ గత కొన్ని రోజులుగా జిల్లాలో వర్షాలు కురవకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. మొక్కలు నాటేందుకు తీసిన గుంతలను అలాగే వదిలేశారు. నర్సరీల్లో నుంచి తెచ్చిన మొక్కలను కుప్పలు కుప్పలుగా ఒకేచోట ఉంచారు. 1.35 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ.. 86 లక్షలు మొక్కలు మాత్రమే నాటారు. వర్షాభావ పరిస్థితుల వల్ల లక్ష్యాన్ని చేరుకుంటామో లేదో అని అధికారుల్లో ఆందోళన మొదలైంది.

ప్రభుత్వ పాఠశాలల్లో..

వివరాలు 8వ పేజీలో..

బయోమెట్రిక్ ఉత్తదేనా?

- హామీలకే పరిమితమైన బయోమెట్రిక్ విధానం
- జిల్లాలోని 184 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తామని హామీ
- హామీ ఇచ్చి రెండు నెలలైనా.. ఇంకా అమలు కాని వైనం
- తమకెలాంటి ఆదేశాలు లేవంటున్న విద్యాశాఖ వర్గాలు
- ఇక డుమ్మా పంతుళ్లకు చెక్ పెట్టేదెప్పుడో?

ప్రభుత్వ పాఠశాలల్లో డుమ్మా కొట్టే ఉపాధ్యాయులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. మొదట అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని భావించినా.. నిర్వహణ భారం కావడంతో.. మొదట ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. జూన్ 12 నుంచి జిల్లాలోని 184 ఉన్నత పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలను అమర్చడం, గదుల్లో సీసీ కెమెరాలను బిగిస్తామని చెప్పినా.. అవి ఇప్పటికీ అమలు కావడం లేదు.



10న పోచంపాడ్‌కు సీఎం కేసీఆర్ రాక



- శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువల ఆధునికీకరణకు పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి
- ప్రాజెక్టు వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు
- నేడు నిజామాబాద్ జిల్లాకు రానున్న మంత్రి హరీష్‌రావు
- జిల్లా ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

7

బతుకమ్మ చీరల పంపిణీని

పకడ్బందీగా నిర్వహించాలి

- దసరా పండుగ నుంచి బతుకమ్మ చీరల పంపిణీ
- పండుగ ప్రారంభం నుంచి తొమ్మిది రోజుల్లో పంపిణీ పూర్తి చేయాలి
- ఆహార భద్రత కార్డుదారులకు చీరల పంపిణీ ద్వారా లబ్ధి చేకూర్చాలి
- స్టాక్‌ను భద్రపరిచేందుకు గోడౌన్‌లను ఏర్పాటు చేసుకోవాలి
- పంపిణీకి వార్డుల్లో, గ్రామాల్లో సురక్షితమైన ప్రాంతాన్ని ఎంపిక చేసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, టెక్స్‌టైల్స్ కమిషనర్ శైలజ

20

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

- విజయ్‌కుమార్ , డిప్యూటీ ఈఈ



'జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం, నిజాంసాగర్, జుక్కల్ మండలాలలో ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.3కోట్ల 25 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో రహదారులను బీటీ రోడ్డుగా మార్చనున్నాం..' అని డిప్యూటీ ఈఈ విజయ్‌కుమార్ తెలిపారు. 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూ లో పంచాయతీరాజ్ పనుల పురోగతిని వివరించారిలా..

ఆంధ్రజ్యోతి : ఇటీవల ప్రభుత్వం ట్రైబల్ సబ్‌ప్లాన్ కింద నిజాంసాగర్, పిట్లం , జుక్కల్ మండలాల్లో ఎన్ని రహదారులను బీటీ రోడ్లుగా మార్చేందుకు ఎన్ని నిధులు మంజూరు చేసింది ? ఎన్ని కి.మీ రోడ్ల పనులు చేపట్టనున్నారు ?

డిప్యూటీ ఈఈ : నియోజకవర్గ పరిధిలోని పిట్లం సబ్‌డివిజన్ పరిధిలో నిజాంసాగర్, పిట్లం, జుక్కల్ మండలాల్లో నాలుగు రహదారులను రూ.3కోట్ల25లక్షలతో 5.5 కి.మీ మేర బీటీ రోడ్లుగా మార్చనున్నాం. ఇందుకు త్వరలో టెండర్ల ప్రక్రియ త్వరలో చేపట్టనున్నాం.

ఆంధ్రజ్యోతి : నియోజకవర్గంలోని పిట్లం, నిజాంసాగర్, జుక్కల్ మండలాల్లో రూరల్ , అర్బన్ పథకాల కింద ఏయే పనులు చేపట్టనున్నారు? ఎన్ని నిధులు మంజూరయ్యాయి.?

డిప్యూటీ ఈఈ : నియోజకవర్గంలోని జుక్కల్ మండల కేంద్రంలో రూరల్, అర్బన్ పథకం కింద జుక్కల్ మండలంలో రూ.7కోట్ల 50 లక్షల వ్యయంతో గోదాంలు, కమ్యూనిటీ హాల్, బస్ షెల్టర్‌లతో పాటు చాండేగాం వంతెన నిర్మాణ పనులు చేపడుతున్నాం. ప్రస్తుతం ఈ పనులు పురోగతిలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : జాతీయ ఉపాధి హామీ పథకం కింద జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం సబ్‌డివిజన్ పరిధిలో ఏయే మండలంలో పనులు చేపడుతునారు ?

డిప్యూటీ ఈఈ : సబ్ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్, పిట్లం, జుక్కల్ మండలాల్లో 5గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు చేపట్టాం. ఒక్కో భవనానికి రూ.13లక్షల చొప్పున కేటాయించడం జరిగింది. పిట్లం మండలంలో భవన నిర్మాణం పూర్తయింది. జుక్కల్, నిజాంసాగర్ మండలాల్లో పనులు పురోగతిలో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : సీఆర్‌ఆర్ నిధుల కింద బీటీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయా ?ఈ పనులు ఎన్ని కోట్లతో చేపట్టారు ?

డిప్యూటీ ఈఈ : 2014-15 ఆర్థిక సంవత్సరానికి సీఆర్‌ఆర్ నిధుల కింద నిజాంసాగర్‌లో 4, పిట్లంలో 5, జుక్కల్ లో 5 రహదారులను 13 కోట్ల వ్యయంతో 26కి.మీ బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాం. ఈ రహదారుల నిర్మాణ పనులను రెండు నెలల క్రితమే పూర్తిచేశాం.

ఆంధ్రజ్యోతి : సబ్‌డివిజన్ పరిధిలోని పంచాయతీరాజ్ అతిథి గృహాల నిర్మాణానికి నిధులు ఏమైనా మంజూరయ్యాయా? అతిథి గృహాలు ఎక్కడ నిర్మించనున్నారు ?

డిప్యూటీ ఈఈ : జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్, పిట్లం, జుక్కల్ మండలాల సబ్‌డివిజన్ పరిధిలో 2014-15 ఆర్థిక సంవత్సరానికి నిజాంసాగర్‌లో రూ.కోటి వ్యయంతో అతిథి గృహ నిర్మాణం చేపట్టనున్నాం. ప్రస్తుతం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి : ఎంఆర్‌ఆర్ నిధుల కిందట ఎన్ని రహదారులకు మరమ్మత్తులు చేపట్టారు?

డిప్యూటీ ఈఈ : నియోజకవర్గంలోని పిట్లం సబ్‌డివిజనల్ పరిధిలో నిజాంసాగర్‌లో 8రోడ్లకు రూ.4 కోట్లు, జుక్కల్‌లో 10 రహదారులకు రూ.4కోట్ల 50 లక్షలు , పిట్లం మండలంలో 11 రోడ్లకు రూ.6కోట్ల 50లక్షలతో మరమ్మతులు చేపట్టాం. పిట్లంలో 10 రహదారులు మరమ్మతులు పూర్తయ్యాయి.

ఆంధ్రజ్యోతి : గ్రామీణ ప్రాంతాల రహదారులను తారు రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు ఏమైనా పంపారా ?

డిప్యూటీ ఈఈ : గ్రామీణ ప్రాంతాల రహదారులను తారు రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటివరకు ప్రతిపాదనలు కోరలేదు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం.

ఆంధ్రజ్యోతి : ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన పథకం కింద తారు రోడ్ల నిర్మాణం ఎన్ని కోట్లతో, ఎన్ని కి.మీ చేపడుతున్నారు ?

డిప్యూటీ ఈఈ : ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 8కోట్ల 30లక్షల వ్యయంతో జుక్కల్ రహదారిని తారు రోడ్డు నిర్మాణం చేపట్టాం. బాబుల్‌గాం, డోన్‌గాం రోడ్ల పనులు సాగుతున్నాయి.

ఆంధ్రజ్యోతి : హరితహారం కింద రహదారుల వెంట ఎన్ని మొక్కలు నాటారు ? వాటి సంరక్షణ ఎలా ఉంది?

డిప్యూటీ ఈఈ : రహదారుల వెంట మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ అధికారులకు సిఫారసు చేశాం. 2, 3 విడతలు రోడ్డుకిరు పక్కలా మొక్కలు నాటడం జరిగింది.

- నిజాంసాగర్

ఆంధ్రజ్యోతి విజిట్



అసంపూర్తిగా మిగిలిన సిమెంట్‌లైనింగ్ పనులు

అటకెక్కిన నల్లవాగు..

ఆధునికీకరణ

- రూ. 19కోట్ల కార్యాచరణ ఫలించేనా?
- ఏళ్ల నుంచి అన్నదాతల ఎదురుచూపులు

నిజాంసాగర్ : వందలాది ఎకరాలకు సాగునీటిని అందించే నాన్ కమాండ్ ఏరియాలోని నల్లవాగు మత్తడి ఆధునికీకరణ అటకెక్కింది. ఇవిగో నిధులు.. అదిగో ఆధునికీకరణ అంటూ గత శీతాకాలం సమావేశాల్లో ప్రభుత్వం రూ. 19 కోట్లు కేటాయిస్తున్నట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది. కానీ శీతాకాలపు సమావేశాలు ముగిసి దాదాపు పది నెలలు గడుస్తున్నా నిధులు మంజూరు నోచుకోలేకపోయింది. నిధులు మంజూరై నల్లవాగు మత్తడి ఆధునికీకరణ అవుతుందని ఎదురుచూసిన రైతులకు నిరాశ మిగిలిపోయింది. నల్లవాగు మత్తడిలో ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరిన ఇసుక మేటల వల్ల మత్తడి నీటి సామర్థ్యం తరిగిపోయింది. 1700 ఎకరాలకు గాను కేవలం 450 ఎకరాలకు మాత్రమే సాగునీరు అందించే స్థితికి పడిపోయింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం నల్లవాగు కాల్వల ఆధునికీకరణ కోసం రూ.కోటీ 75లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో మత్తడి కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణ పనులు చేపట్టింది. కానీ కేవలం ఎడమ కాలువ లైనింగ్ పనులు దాదాపు 4.5 కి.మీ వరకు చేసి అప్పట్లో కాంట్రాక్టరు చేతులు దులుపుకున్నాడు. కుడి కాలువకు ఎలాంటి మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ఈ కాలువకు గండ్లు పడి చెరువులోకి నీరు సక్రమంగా వెళ్లకపోవడంతో రైతులు అనేక తిప్పలు పడుతూనే ఉన్నారు. ఈ కాలువల ఆధునికీకరణ పనులు పూర్తి చేయించాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రస్తుత ఎమ్మెల్యే కాలువలను పర్యవేక్షించి సత్వరమే పనులను పూర్తి చేయించి రైతుల కష్టాలను తొలగించాలని అధికారయంత్రంగానికి అప్పట్లో సిఫారసు చేశారు. అయినా నల్లవాగు ఆధునికీకరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నిలిచిపోయాయి. నల్లవాగు కాల్వల ఆధునికీకరణ పనులు పూర్తిచేయకముందే రూ.80లక్షల బిల్లులు అధికారులు చెల్లించడం గమనార్హం. నల్లవాగు మత్తడిని 1976వ సం. నర్సింగ్‌రావుపల్లి గ్రామ శివారులోని మంజీరా ఉపనదిపై నిర్మించారు. అప్పట్లో మాగి, గోర్గల్, ఓడ్డెపల్లి , మరిపల్లి గ్రామాల్లోని సుమారు 1700 ఎకరాలకు నీరందించేది. కాలక్రమేణా మెదక్ జిల్లా (ప్రస్తుత సంగారెడ్డి జిల్లా) ఎగువ ప్రాంతాల నుంచి ఇసుక మేటలు నల్లవాగు మత్తడిలో వచ్చి చేరడంతో మత్తడి ఇసుకతో కొంత కూడుకుపోయింది. దీంతో నీరు నిలవ లేకపోతుంది. ఈ మత్తడిని నమ్ముకున్న ఎగువ గ్రామాలైన వెల్గనూర్, నర్సింగ్‌రావుపల్లి , మంగ్లూరు గ్రామాల రైతులు లిఫ్ట్ పద్ధతిని ఎంచుకుని గ్రామ శివారులో ఉన్న సాగు భూములకు నీటిని వాడుకుంటున్న రైతాంగానికి కూడా తిప్పలు తప్పడం లేదు. తెలంగాణ ప్రభత్వం నీటి వనరుల మరమ్మతులకు పెద్దపీట వేస్తున్నా.. నల్లవాగు మత్తడి ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడం పై ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నేతలు, అధికారులు స్పందించి నల్లవాగు ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



నల్లవాగుకు చెందిన కుడి కాలువ ఇదే..

రైతు సమాచారం



సోయా, పత్తిలో తెగుళ్ల బెడద

మద్నూర్ : మండలంలో ఈ సారి రైతులు పెసర, మినుము, సోయా, పత్తి పంటలను అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. కాగా ప్రస్తుతం ఈ పంటలకు తెగుళ్ళ బెడద పట్టుకుంది. ఏ తెగులుకి ఏ మందు వాడాలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు వివరిస్తున్నారిలా..

● పెసర- మినుములో త్రుప్పు తెగులు..

పెసర, మినుము పంటలు వేసి 35-40 రోజుల దశలో ఉన్నాయి. ఈ పంటలకు త్రుప్పు తెగులు ఆశిస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్‌ప్లస్, కార్బెండిజం, మందును 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలి.

● సోయాలో లద్దెపురుగు..

సోయా పంట 30 రోజుల దశలో ఉంది. ఎక్కువగా లద్దెపురుగు ఆశిస్తుంది. దీని నివారణకు ట్రయజోఫాస్ 2.మి.లీ లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలి.

● పత్తిలో పచ్చదోమ, తెల్లదోమ పిండినల్లి బెడద..

పత్తిపంటలో పచ్చదోమ, తెల్లదోమ, పిండినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. తెల్లదోమను నివారణకు పసుపు డబ్బాకు జిగురు పూసి పొలంలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకోవాలి. ఇమిడోక్లోప్రిడ్ 0.6మి.లీ లీటరు నీటికి లేదా ఎసిఫేట్ 1.5గ్రా లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయవచ్చు. వలన నివారించవచ్చు. వేపనూనే 5 మి.లీ లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలి.

ఆధ్యాత్మికం

తీర్థంతో.. ఆరోగ్య, ఆధ్యాత్మిక శక్తి

బాన్సువాడ టౌన్ : ఆలయంలో దేవుడిని దర్శించుకున్న తరువాత మనం తీర్థం తీసుకుంటాం. కానీ తీర్థాన్ని మూడు సార్లు తీసుకోవాలని, ఎందుకు తీసుకోవాలని చాలా మందికి తెలియదు. పూజ చేసిన తరువాత తీసుకునే తీర్థంలో పంచామృతాలు, తులసి దళాలు , సుగంధద్రవ్యాలు మంత్రశక్తులు ఉంటాయి. దీంతో ఆ తీర్థం అత్యంత పవిత్రంగా మారుతుంది. ఈ తీర్థం తీసుకోవడం ద్వారా మన ఆరోగ్యం, మన ఆధ్యాత్మిక శక్తి మెరుగవుతాయి. మొదటి సారి తీర్థం తీసుకుంటే శారీరక, మానసిక శుద్ధి, రెండోసారి తీసుకుంటే న్యాయ, ధర్మ ప్రవర్తనలు చక్కదిద్దుకుంటాయి. మూడో సారి తీసుకుంటే పవిత్రమైన పరమేశ్వరుని పరమపదం అనుకోని తీసుకోవాలని పండితులు చెబుతున్నారు. తీర్థం తీసుకున్న తరువాత తలపై తుడుచుకోకూడదు. ఎందుకంటే తలపైన బ్రహ్మ దేవుడు ఉంటాడని, మన ఎంగిలి బ్రహ్మకు అర్పనం చేసిన వారమవుతామని, అలా చేయకూడదని పండితులు చెబుతున్నారు.

లీడర్ వాయిస్

శ్రావణ సోమ, శనివారాల్లో.. ఒంటిపూట బడులు నిర్వహించాలి



బాన్సువాడ టౌన్ : హిందువులకు అత్యంత పవిత్రమైన మాసం శ్రావణమాసం కాబట్టి ప్రభుత్వం శ్రావణ సోమ, శనివారాల్లో ఒంటి పూట బడులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ఏ విధంగానైతే ఒంటి పూట బడులు నిర్వహిస్తారో అదే విధంగా శ్రావణ మాసంలో కూడా సోమ, శనివారాలలో ఒంటి పూట బడులు నిర్వహించాలి. ప్రభుత్వం గురుకుల పాఠశాలాలను ఏర్పాటు చేయడం హర్షణీయమే. కానీ ప్రభుత్వ పాఠశాలల్లోనే గురుకులాలను కొనసాగించినట్లయితే విద్యావ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. ప్రభుత్వానికి కూడా ఖర్చులు తగ్గుతాయి.

- బాల్‌రాజ్, తపస్ బాన్సువాడ మండల అధ్యక్షుడు

వరి పంటకు తెగుళ్లు.. ఆందోళనలో రైతులు

నాగిరెడ్డిపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో బోరు బావుల కింద సాగు చేస్తున్న వరిపంటలకు వివిధ తెగుళ్ల సోకుతున్నాయి. పంటపై తెగుళ్ల సోకుతుండడంతో రైతులు అందోళన చెందుతున్నారు. బోరుబావుల వద్ద వరినాట్లు వేసి నెల రోజులు అవుతున్నందున వరి పంటలకు మొగి పురుగు, హిస్పా పురుగులు సోకి వరి పంటలను నాశనం చేస్తున్నాయి. హిస్పా వరి పైరు ఆకులను తీనేస్తుండగా మోగి పురుగు వరి మొగి బాగాన్ని కొరికివేయడంతో పంట నాషనం అవుతుందని రైతులు అందోళన చెందుతున్నారు. మండలంలో బోరు బావుల కింద ఇప్పటివరకు 1100ల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు.నాగిరెడ్డిపేటతో పాటు వదల్‌పర్తి, ఆత్మకూర్, తదితర గ్రామాల్లో మొగి పురుగు, హిస్పా తెగుల్లు సోకి పంటలు నాశనం అవుతున్నాయి. దీంతో వివిధ గ్రామాల్లో పంటలపై సోకిన వ్యాధులను స్థానిక వ్యవసాయాధికారి విజయ్‌శేఖర్, ఏఈవో సతీష్‌లు గ్రామల్లో పర్యటిస్తూ పంటలను పరిశీలిస్తున్నారు. తెగుళ్ల నివారణకు కావాల్సిన సూచనలను రైతులకు వివరిస్తున్నారు. మొగి నివారణ కోసం 3-జి 7 కిలోలు, 4-జీ 4 కిలోల గుళికలను ఎకరం పోలంలో చల్లాలని అలాగే హిస్పా సోకిన వరి పంటపై దీని నివారణ కోసం క్లోరోఫైరిప్వాస్ 350 మి.లీ.ల మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచుకారీ చేయించాలని సూచిస్తున్నారు. పంటలపై తెగుళ్ల సోకుతుండడంతో దిగుబడి తక్కువయ్యే అవకాశాలు ఏర్పడుతున్నాయి.


వరి పంటకు మొగి పురుగు సోకిన దృశ్యం


తెగులు సోకిన పంటను పరిశీలిస్తున్న ఏవో

జర దేఖో!!

వేధింపులు మానుకోవాలని ఆర్టీసీ కార్మికుల రిలే దీక్షలు


డిపో ముందు రిలే దీక్షలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

కామారెడ్డిటౌన్: కామారెడ్డి ఆర్టీసీ డిపో పరిధిలోని కార్మికులపై అధికారుల వేధింపులు మానుకోవాలని, తమ డిమాండ్‌లను పరిష్కరించాలని మంగళవారం డిపో కార్యాలయం ముందు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ డిపో ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, రిజినల్ కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ డబుల్ డ్యూటీలకు విళితే అదికారులు తమకు డ్యూఆఫ్ ఇవ్వకుండా వేదింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఏడీసీ షఫిలింగ్ పూర్తి స్థాయిలో పారదర్శకంగా చేయాలని, కండక్టర్స్, డ్రైవర్ల కొత్త ఛాట్ వేయాలని, కండక్టకర్లకు మెరుగైన టిమ్స్ మిషన్లను అందించాలని, అక్రమ చార్జి షీట్లు, డెబిట్స్ రద్దు చేయాలని, డీడీల పేరున సూపర్‌వైజర్లు కార్మికులను వేధించడం మానుకోవాలని తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.దీక్షలో డ్రైవర్‌లు, కండక్టర్లు, కార్మికులు పాల్గొన్నారు.

సౌదీలో వెల్లుట్ల యువకుడి ఆత్మహత్య

ఎల్లారెడ్డి టౌన్ : బతుకువెరువుకోసం సౌదీ అరేబియాకు వెళ్లిన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు మంగళవారం గ్రామస్థులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన నర్వ అశోక్ (23) అనే యువకుడు 15 నెలల క్రితం సౌదీ అరేబియాకు వెళ్లి అక్కడ కంపెనీలో పనిచేసుకుంటూన్నాడు. అయితే సోమవారం అశోక్ తను పనిచేసే ప్రాంతంలో ఉరివేసుకోని ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతుడి కుటుంభాన్ని ఎంపీపీ నక్క గంగాధర్ పరామార్శించారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకువచ్చేలా ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డితో మాట్లాడి సమాచారం అందించినట్లు తెలిపారు.


అశోక్ (ఫైల్)

అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

నాగిరెడ్డిపేట: మండలంలోని వదల్‌పర్తి గ్రామానికి చెందిన ఎర్ర పెంటమ్మ (38) అనే మహిళ గ్రామ శివారులోని పోచారం ప్రాజెక్టు నీటిలో పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై పూర్ణేశ్వర్ తెలిపారు. వదల్‌పర్తి గ్రామానికి చెందిన పెంటమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు. దీంతో జీవితం పై విరక్తి చెందిన ఆమె సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి గ్రామ శివారులోని పోచారం ప్రాజెక్టు నీటిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె ఇంటికి రాకపోవడంతో సాయంత్రం వరకు కుటుంబ సభ్యులు గాలించారు. మంగళవారం సాయంత్రం నీటిలో శవమై తెలడంతో సంఘటన స్థలానికి ఎస్సై చేసుకొని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాన్స్‌కో డివిజనల్ కార్యాలయం ముందు ధర్నా


డీఈ నాగరాజుకు వినతిపత్రం అందజేస్తున్న ట్రాన్స్‌కో ఉద్యోగులు

కామారెడ్డిటౌన్: అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విద్యుత్ శాఖలో విలీనం చేసిన విషయమై హైకోర్టు పిల్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం టీఆర్‌వీకేస్ యూనియన్‌ల ఆధ్వర్యంలో కామారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. కార్మికులకు న్యాయం చేయాలని అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం డీఈ నాగరాజుకు వినతిప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకలు శ్రీనివాస్, గులాం గౌస్, బాపురెడ్డి, సుధాకర్, జానీ, రాజేందర్, ముకీమ్, స్వామి, శ్రీను, తిరుపతిరెడ్డి, సర్దనశ్రీను, మహమూద్, నవీన్ పాల్గొన్నారు.

జిల్లాలో రూ.80.80 కోట్ల స్త్రీ నిధి రుణాలు

● స్త్రీ నిధి కామారెడ్డి ఏరియా మేనేజర్ మోహిజ్

తాడ్వాయి: 2017-18 సంవత్సరానికి గాను స్త్రీ నిధి నుంచి గ్రామాల్లోని డ్వాక్రా సంఘాల సభ్యులకు రూ.80.80 కోట్ల రుణాలు ఇవ్వడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్త్రీ నిధి ఏరియా మేనేజర్ మోహిజ్ తెలిపారు. క్రిష్ణాజివాడి గ్రామంలో మంగళవారం ఆయన పల్లె సమగ్ర సేవా కేంద్రాన్ని పరిశీలించారు. పల్లె సమగ్ర సేవా కేంద్రం ఎలా పని చేస్తుంది అనే విషయమై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ పేద మహిళలల ఆర్థికాభివృద్ధికి ప్రత్యే క ప్రణాళికలు రూపొందించిందన్నారు.

ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

రామారెడ్డి:మండలంలోని రెడ్డిపేట్ గ్రామ పరిధిలో పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామ పరిధిలో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసి రూ.12720ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ ఆరుగురిని కోర్టులో హాజరు పరిచామన్నారు.

విద్యార్థులకు మంచి చదువునందించాలి: జేసీ



విద్యార్థికి నోటు బుక్కులందిస్తున్న జేసీ సత్తయ్య

సదాశివనగర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాద్యాయులు సమయ స్ఫూర్తిని పాటించి విద్యార్థులకు నాయ్యమైన చదువులు అందజేస్తే భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జాయింట్ కలెక్టర్ సత్తయ్య అన్నారు. ప్రతి విద్యార్థిని హరితహారంలో భాగస్వాములను చేస్తే ప్రభుత్వ పాఠశాలలు హరిత వనాలుగా తయారవుతాయన్నారు. మండలంలోని లింగంపల్లిలో శ్రీ గోపాలమిత్ర గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితహారంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాలను తనికీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులను ఆభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోగలిగితే తల్లిదండ్రులు కళలు గన్న కళలను నెరవేర్చిన వారవుతారన్నారు. శ్రీ గోపాల మిత్ర గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో 2000 మొక్కలు నాటి పెంచి పోశిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్‌సింగ్, వీఆర్వో భూపతిరెడ్డి, సర్పంచ్ చందర్ రావు, ఉపసర్పంచ్ ఎడ్ల గంగ రాం, ఎస్ఎంసీ చైర్మన్ బాలకిషన్, శ్రీ గోపాల మిత్ర గ్రామ రైతు సంఘం ప్రతినిధులు చిన్నబీర మోహన్‌రావు, బల్వంత్ రావు, రెవెన్యూసిబ్బంది సు .ధీర, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి డీపీఆర్వోగా వెంకటేశ్వర్‌రావు

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా డీపీఆర్వోగా వెంకటేశ్వర్‌రావు మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కామారెడ్డి డీపీఆర్వోగా ఉన్న ప్రణిత్‌కుమార్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో సూర్యాపేట డీపీవో కార్యాలయంలో సీనియన్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సహాయ పౌర సంబందాల అధికారిగా పదోన్నతిపై కామారెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మర్యదపూర్వకంగా జిల్లా కలెక్టర్ సత్యనారాయణను కలిశారు.

ప్రాజెక్టుల సమాచారం



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.50	90.31	9.656	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.30	17.5	1.352	0	0



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.30,000
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.29,600
వెండి	10 గ్రాములకు	రూ. 420



సినిమా గైడ్ కామారెడ్డి

ప్రియా70 ఎంఎం	నిన్నుకోరి
ప్రియా 35 ఎంఎం	ఫిదా
శాంతి	బాహుబలి 2
దర్శన్	గౌతమ్‌నంద

ఆంధ్రజ్యోతి
4
కామారెడ్డి
కామారెడ్డి ၊ బుధవారం 2 ఆగస్టు 2017
కామారెడ్డి ၊ మాచారెడ్డి ၊ దోమకొండ ၊ భిక్కనూరు ၊ సదాశివనగర్ ၊ తాడ్వాయి ၊ రాజంపేట ၊ రామారెడ్డి ၊ బీబీపేట

వర్షాలు కురవాలని పోచమ్మకు జలాభిషేకం

రామారెడ్డి: మండలంలోని కన్నాపూర్ గ్రామ పరిదిలో తండా మహిళలు పెద్ద ఎత్తున పోచమ్మకు జలాభిషేకాలు, పూజలు నిర్వహించారు. వర్షాలు సకాలంలో కురవాలని వివిధ రకాల పూజలు చేసి వంద కొబ్బరి కాయలు కొట్టారు. వర్షాలు సకాలంలో కురవక పంటలు వేయక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వేసిన మొక్కజొన్న పంటలు వాడిపోతున్నాయని వర్షాలు కురవాలని పోచమ్మకు పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తండా మహిళలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

మండలంలో 44 గ్రామ సంఘాలున్నాయి



శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం, కామారెడ్డి

ఆంధ్రజ్యోతి : మండలంలో ఎన్ని గ్రామ సంఘాలున్నాయి?

ఏపీఎం : మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో మొత్తం 44 గ్రామ సంఘాలున్నాయి. ఇప్పటి వరకు అన్ని సంఘాలు రిజిస్ట్రేషన్ చేయబడింది.

ఆంధ్రజ్యోతి : సంఘాల పూర్తి సమాచారం?

ఏపీఎం : గత నెల వరకు 1005 సంఘాలున్నాయి. అయితే ఇందులో 10990 మంది సభ్యులున్నారు.

ఆంధ్రజ్యోతి : బ్యాంకు లింకేజీ ఎన్ని సంఘాలు ఇప్పించారు?

ఏపీఎం : 2017-18 సంవత్సరంలో 788 సంఘాలకు రూ.18.46 కోట్ల బ్యాంకు లింకేజీ ఇప్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అయితే ఇప్పటి వరకు 39 సంఘాలకు రూ.8.3 కోట్లు బ్యాంకు లింకేజీ ఇప్పించాము. అంతేగాకుండా 90 శాతం రికవరీ సైతం సాధించాము.

ఆంధ్రజ్యోతి : స్త్రీ నిధి రుణాలు ఎన్ని ఇచ్చారు?

ఏపీఎం : స్త్రీ నిధిలో 692 సంఘాలుండగా 3009 మంది సభ్యులున్నారు. ఇందులో రూ.8.12 కోట్ల అప్పులు ఇవ్వడం జరిగింది. అయితే ఇందులో వంద శాతం రికవరీ జరిగింది. దీంతో మండలం ఏ గ్రేడ్‌లో నిలిచింది.

ఆంధ్రజ్యోతి : ఇంకా ఎలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు?

ఏపీఎం : ఐకేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలైన మార్పు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, తదితర కార్యక్రమాల్లో పాల్గొంటున్నాము.

- కామారెడ్డి రూరల్

కామారెడ్డి న్యాయవాదుల ఫోన్ నెంబర్లు

సంజీవరావు	9440595150
సురేందర్‌రెడ్డి	9491534952
కె.శేషు	9866863254
తిరుమల్‌రెడ్డి	9440523498
వెంకట్రామ్‌రెడ్డి	9397323567
వెంకటరత్నం	9949701446
ఎ.శ్రీధర్	9440252500
పి.శ్రీనివాస్‌రెడ్డి	9440502343
శ్యామ్‌గోపాల్‌రావు	9440345645
శ్రీనివాస్‌చారి	9502594295
శ్రీకాంత్‌గౌడ్	9959529595
విజయ్‌కుమార్‌రెడ్డి	9849164560

నాసిరకంగా మిషన్ కాకతీయ పనులు

● 'కమీషన్' కాకతీయలా తూతూ మంత్రపు పనులు ● రూ.82.75 లక్షలు బూడిదలో పోసిన పన్నీరేనా...! ?

కామారెడ్డి రూరల్ : కాకతీయులు నిర్మించిన చెరువుల్లో పునరుద్ధరణ పనులు చేపట్టి వాటికి కొత్త దశ తీసుకురావాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తూ మిషన్ కాకతీయ పథకం కింద పునరుద్ధరణ పనులు చేపడుతుంటే కొంత మంది కాంట్రాక్టర్లు, అధికారుల కక్కుర్తితో ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పడుతోంది. అంతేగాకుండా ప్రభుత్వానికి సైతం మచ్చ తీసుకువచ్చేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు సైతం బహిర్గతమే. అయినా అటు ప్రభుత్వం కానీ, ఇటు సంబంధిత అధికారులు గానీ చూసీ చూడనట్లుగా మెదులుతున్నారనే ఆరోపణలున్నాయి. కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి పెద్ద చెరువులో గత యేడు మిషన్ కాకతీయ పథకం కింద పునరుద్ధరణ పనులు చేపట్టడానికి గాను రూ.82.75 లక్షలు మంజూరు చేసింది. పనులను గత సంవత్సరం నుంచి చేపడుతున్నారు. అయితే ప్రస్తుతం చేపడుతున్న సిమెంట్, కాంక్రీట్ పనుల్లో పూర్తిగా నాణ్యత లోపించినట్లుగా స్పష్టంగా కనిపిస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. పనులు జరుగుతున్న తీరును ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులు పరిశీలించినప్పటికీ వారికి మాత్రం నాణ్యత లోపం కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులను పూర్తిగా కొత్తగానే చేపట్టాల్సి ఉన్నా నిధులు సరిపోకనా, లేక ఇంకెవరి ఒత్తిడి వల్లనో కానీ ఒక తూము, ఒక అలుగు, మెట్లు, కెనాల్, కల్వర్టు మాత్రమే కొత్తగా నిర్మించారు. అయితే మరో తూము, రెండో అలుగులకు పైపైన మరమ్మతులు నిర్వహించి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కొత్తగా నిర్మించిన అలుగులు కూడా నాసిరకంగా నిర్మించారని, మరమ్మతులు చేపడుతున్న అలుగులకు కూడా పైపైన మెరుగులు అద్దుతున్నారని పేర్కొంటున్నారు. ఇలా పనులు నిర్వహిస్తే చెరువు పూర్తిగా నిండితే మళ్లీ లీకేజీలు అయ్యే ప్రమాదముందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులను నాణ్యతతో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ ఏఈ రాంప్రసాద్‌ను వివరణ కోరగా పనులు నాణ్యతగానే చేపడుతున్నామన్నారు. గత సంవత్సరం ఒక అలుగు కొత్తగా నిర్మించామని, ప్రస్తుతం మరో అలుగుకు మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.



చిన్నమల్లారెడ్డిలో నాసిరకంగా నిర్మిస్తున్న చెరువు అలుగు

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

● అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు సమకుర్చుస్తున్న ప్రభుత్వం
● ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్



ముదాంగల్లి ప్రాథమిక పాఠశాల అదనపు గదులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్

కామారెడ్డి: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను సమకురుస్తుందని ప్రభుత్వ విప్ గంపగోవర్దన్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి 18వ వార్డులో బాలికల ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్మించిన రెండు అంగన్‌వాడీ భవనాలను ప్రారంభించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల అదనపు గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడి కేంద్రాల్లో చదివే పిల్లలకు పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మౌలిక వసతులను సమకురుస్తున్నారన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అదనపు గదులను నిర్మించి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉచిత విద్యను, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. పేద, మధ్య తరగతి, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిప్పిరి సుష్మవెంకటి, మున్సిపల్ కౌన్సిలర్లు ముదాం సిద్దమ్మ, సంగి మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ మసూద్ అలీ, భూంరెడ్డి, కుంబాల రవియాదవ్, ఆనంద్‌కుమార్, గణేష్, పిట్ల వేణుగోపాల్, టీఆర్ఎస్ నాయకులు నిట్టు వేణుగోపాల్‌రావు, ముదాం ఎల్లయ్య, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మామిండ్ల రమేష్, ఇప్ప శ్రీనివాస్, అర్చిత్‌గౌడ్, గైని శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనారాయణ, పున్న రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో కదం తొక్కిన బీడీ కార్మికులు

మాచారెడ్డి: బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.1వెయ్యి జీవన భృతిని చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాచారెడ్డి మండలంలోని బీడీ కార్మికులు మంగళవారం కదం తొక్కారు. మాచారెడ్డి గ్రామం నుంచి భారీ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు తరలివచ్చి ఆందోళనను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ నూతన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి శివంగి సత్యం మాట్లాడుతూ బీడీ కార్మికులకు నిబంధనలు తొలగించి యాభై సంవత్సరాల పైబడిన బీడీ కార్మికులందరికి జీవన భృతి అందించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 2014 28వ తేది లోపు పీఎఫ్ నంబర్ కలిగిన వారికే ప్రభుత్వం జీవన భృతిని అందిస్తుందని దీనిని తొలగించి బీడీలు చేసే ప్రతి కార్మికురాలికి, కార్మికుడికి జీవన భృతి అందించాలన్నారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలభైరవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రామారెడ్డి: మండల కేంద్రంలోని ఇస్సన్నపల్లిలో వెలసిన కాలభైరవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామి వారికి పర్వదినం కావడంతో ఉదయం నుంచి వివిధ గ్రామాల నుంచి శ్రావణ మాసం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గుండంలో స్నానాలు చేసి స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, హోమాలు, సింధూర పూజలు చేశారు. స్వామి వారి సన్నిధిలో భజన కీర్తనలు అలపించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అనేక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి సతీష్‌గుప్తా, ఆలయ ఈవో శ్రీరాం రవీందర్, జూనియర్‌అసిస్టెంట్ సురేందర్, ప్రధాన పూజారులు శ్రీనివాస్ శర్మ, మనీష్‌శర్మ, కుకుట్ల బాల్‌నర్సయ్య, ఆలయ సిబ్బంది నాగరాజు, పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వర ఆలయంలో...

భిక్కనూరు: మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాసోత్సవాల్లో భాగంగా స్వామి వారికి ఆలయ అర్చకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుండే అదిక సంఖ్యలో ఆలయానికి చేరుకోని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శ్రావణమాసం సందర్భంగా ఇందూరుసాదు పరిషత్ ప్రచార కార్యదర్శి కృష్ణానందాస్వామి శివగీత ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.



సిద్ధరామేశ్వర ఆలయంలో శివగీతా ప్రవచనం చేస్తున్న కృష్ణానంద స్వామి

టీయూ సౌత్‌క్యాంపస్‌లో కొనసాగుతున్న విద్యార్థుల ఆందోళన

భిక్కనూరు: మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ ఎదుట విద్యార్థులు చేస్తున్న అందోళన కొనసాగుతుంది.మంగళవారం రెండో రోజు క్యాంపస్ ఎదుట వారి సామాన్లతో విద్యార్థులు అందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వెంటనే హాస్టల్‌ను తెరవాలని డిమాండ్ చేశారు. జూలై 3న హాస్టల్‌ను పునః ప్రారంభం అవుతుందని చెప్పి ఇప్పటివరకు హాస్టల్‌ను ప్రారంభించకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు హాస్టల్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తుల తేదీ పొడగింపు

మాచారెడ్డి: ఎస్సీ కార్పొరేషన్ రుణాల ద్వారా ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులు రుణాలు పొందుటకు దరఖాస్తులు ఆహ్వానించి ఆ దరకాస్తులను జూలై 31వరకు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రర్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. కాని రిజిస్ట్రర్ చేసుకోనుటకు ఈ నెల 15 వరకు పొడగించినట్లు ఎంపీడీవో లక్ష్మణ్ తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను రిజిస్టర్ చేసుకోని ఎంపీడీవో కార్యాలయంలో అందించాలన్నారు.

వంద మంది పేద విద్యార్థులకు నగదు పంపిణీ

ఎల్లారెడ్డి టౌన్ : పట్టణానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మోత్కురి జగదీశ్వర్ వంద మంది పేద విద్యార్థులకు మంగళవారం ఒక్కొక్కరికి వంద రూపాయలు చొప్పున పదివేల నగదు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని ఎంపిక చేసిన 100 మంది పేద, అనాథ విద్యార్థులకు వారి చదువుకు ఆర్థిక అవసరాల నిమిత్తం ఒక్కొక్కరికి 100 రూపాయల చొప్పున మొత్తం పదివేల రూపాయలను అందజేశారు. విద్యార్థులకు నగదును అందజేసిన విశ్రాంత ఉద్యోగి జగదీశ్వర్ ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. పాఠశాల ఎస్ఎమ్‌సీ ఛైర్మన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు, శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఇంటర్వ్యూ

గ్రామాల్లో రెవెన్యూ సర్వే నిర్వహిస్తున్నాం



లక్ష్మణ్, తహసీల్దార్ గాంధారి

ఆంధ్రజ్యోతి: మండలంలో రెవెన్యూ సర్వే నిర్వహిస్తున్నారా?

తహసీల్దార్: మండలంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సర్వేను నిర్వహిస్తున్నాం. ఒక్కొక్క గ్రామానికి ముగ్గురు వీఆర్వోల చొప్పున సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి : బీనామీ ఖాతాలను ఎలా గుర్తిస్తున్నారు?

తహసీల్దార్ : ఇప్పటికే మండలంలో చాలా వరకు ఒక రైతు పేరు మీద రెండు మూడు ఖాతాలు ఉన్న రైతులను గుర్తించి తొలగించడం జరిగింది. ఇంకా చాలా ఉన్నాయి. వాటిని ఈ సర్వేతో తూడిచివేస్తాం.

ఆంధ్రజ్యోతి : మండలంలో మొక్కలు సిద్ధంగా ఉన్నాయా?

తహసీల్దార్ : మండలంలోని అన్ని గ్రామాల్లో హరితహారంలో భాగంగా నాటడానికి నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే అన్ని గ్రామాల సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు,ప్రజాప్రతినిధులకు మొక్కలు తీసుకెళ్లాలని సూచించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి : తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎలాంటి మొక్కలు నాటుతున్నారు?

తహసీల్దార్ : తహసీల్ కార్యాలయం ఆవరణలోని ఖాళీ స్థలంలో నాటడానికి ప్రైవేట్ నర్సరీ నుంచి కొనుగోలు చేసి తీసుకురావడం జరుగుతుంది.మంచి మొక్కలు కార్యాలయ ఆవరణలో నాటుతాం.

ఆంధ్రజ్యోతి : వీఆర్వోలు స్థానికంగా ఉంటున్నారా?

తహసీల్దార్ : వీఆర్వోలందరూ స్థానికంగానే ఉంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు.

- గాంధారి

శిథిలావస్థలో గ్రంథాలయం

- భయపడుతున్న పాఠకులు
- పట్టించుకోని అధికారులు

జర దేఖో!!



గాంధారిలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయం ఇదే..



పెచ్చులూడుతున్న భవనం పైకప్పు

గాంధారి: పురాతన భవనంలో ఉన్న గ్రంథాలయం ఎప్పుడు కూలుతుందో అని పాఠకులు భయపడుతున్నారు.మండల కేంద్రంలోని గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది.కొద్దిపాటి వర్షాలు కురిస్తే భవనం లీకేజీ అయి గ్రంథాలయంలోని పుస్తకాలు తడుస్తున్నాయి. పాఠకులు పత్రికలు, పుస్తకాలు చదువుదామని గ్రంథాలయానికి వస్తే భవనం పై కప్పు పెచ్చులూడటంతో పాఠకులు భయపడుతున్నారు. అయితే ఈ గ్రంథాలయం 2003 సంవత్సరం కంటే ముందు అద్దె భవనాల్లో కొనసాగింది. 2003లో అప్పటి మంత్రి నెరెళ్ల అంజనేయులు పోలీసు స్టేషన్ భవనాన్ని గ్రంథాలయానికి ఇప్పించారు. పోలీసు స్టేషన్ భవనం నూతనంగా బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేయడంతో ఈ భవనాన్ని గ్రంథాలయశాఖకు అప్పగించారు. అప్పటినుంచి ఇప్పటివరకు అదే భవనంలో గ్రంథాలయం కొనసాగుతుంది. కాని గ్రంథాలయ భవనం పురాతనమైనది కావడంతో సమస్యలకు నిలయంగా మారింది. గాంధారి గ్రంథాలయానికి మరమ్మతులు చేయాలని పాఠకులు కోరుతున్నారు. దీనికి తోడు గ్రంథాలయానికి పూర్తిస్థాయి గ్రంథపాలకుడు లేకపోవడంతో ఇన్‌చార్జీ పాలనతో ఇబ్బందులు పడుతున్నారు. అటెండర్‌తోనే గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు.అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేసి రెగ్యూలర్ గ్రంథపాలకుడిని నియమించాలని పాఠకులు కోరుతున్నారు.

మహిళల కోసమే దీపం సిలిండర్

- ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి



డ్వాక్రా మహిళలకు దీపం సిలిండర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి

గాంధారి: మహిళల కోసమే దీపం సిలిండర్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వం సరఫరా చేస్తున్న దీపం పథకంలో భాగంగా సిలిండర్‌లను ఆయన పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కంట్లోంచి నీళ్ల రాకుండా దీపం సిలిండర్‌లను రూ.1090లకు అందిస్తున్నామన్నారు. మిగతా రూ.1600లు ప్రభుత్వం భరిస్తుందన్నారు. నూతనంగా ఏర్పడ్డ జిల్లాల్లో ఇప్పటివరకు ఏ మండలంలో కూడా దీపం సిలిండర్‌లు మంజూరు కాలేదని కేవలం జిల్లాలోని గాంధారి మండలంలోనే ఈ దీపం సిలిండర్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు.మండలంలో ఇంతకు ముందు 1013 సిలిండర్‌లు అందించామని ఇప్పుడు 454 సిలిండర్లను సబ్సిడీతో అందిస్తున్నామన్నారు. ఇక నుంచి మహిళలు కట్టెలపొయ్యి వాడనవసరం లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తానాజిరావు, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీపీ యశోధబాయిశివాజిరావు, సర్పంచ్ సత్యం, డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ ముకుందరావు, ఎంపీడీవో సాయాగౌడ్, ఏపీఎం గంగరాజు, ఎంఈవో సెవ్లానాయక్, శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ రాంకిషన్‌రావు, నరేష్, సంతోష్, సాయిలు, కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి రక్షించాలి..

ప్రతీ ఒక్కరు బాధ్యతయుతంగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హరితహారంలో భాగంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

గొల్లకుర్మల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రామారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం గొల్లకుర్మల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ గొర్రెలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మోషన్‌పూర్ గ్రామంలో 15 మంది లబ్ధిదారులకు 15 యూనిట్ల గొర్రెలు మొత్తం 315 గొర్రెలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ప్రభుత్వం చేయనంతా అభివృద్ధిని గొల్లకుర్మలకు చేస్తున్నారని అందులో భాగంగానే గొర్రెలను పంపిణీ చేస్తున్నామన్నారు. గొర్రెలను ఎవరు అమ్ముకోవద్దని అలా అమ్ముకుంటే కేసులు అవుతాయన్నారు.కార్యక్రమంలో జడ్పీటీసీ రాజేశ్వర్‌రావు, ఎంపీపీ బంజ విజయ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారెడ్డి రాజిరెడ్డి, సీడీసీ ఛైర్మన్ లింగారెడ్డి, సొసైటీ ఛైర్మన్ దశరథరెడ్డి, కాలభైరవస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ గంజి సతీష్, గొల్లకుర్మల మండలాధ్యక్షుడు పాలమల్లేష్‌యాదవ్, గ్రామ సర్పంచ్ మెరుగు సరిత, గ్రామాధ్యక్షుడు మెట్టె జగదీష్, గొల్లకుర్మలు బాల్‌రాజు, రాజయ్య, వినోద, లక్ష్మీ, టీఆర్ఎస్ నాయకులు పడిగెల శ్రీ నివాస్, రాజేందర్‌గౌడ్, శ్రీశైలం, అరవింద్‌గౌడ్, ప్రవీన్ రెడ్డి, సుప్పని రవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని 5న ధర్నా

లింగంపేట : ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈనెల 5న కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్టీ ఎస్టీ ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగ వెంకటి, కిషన్ తెలిపారు. ఆయన మంగళవారం లింగంపేట మండల విద్యావనరుల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎంతో నష్టం జరుగుతుందని ప్రభుత్వం స్పందించి వెంటనే సీపీఎస్ విదానాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. ధర్నాకు జిల్లాలోని సీపీఎస్ ఉద్యోగులంతా హాజరుకావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు సంగయ్య, గోపాల్ ఉన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధాయులు

ఎల్లారెడ్డి డీఎస్పీ కొత్తపల్లి నర్సింహా బదిలీ

ఎల్లారెడ్డి టౌన్ : ఎల్లారెడ్డి మొట్ట మొదటి డీఎస్పీగా పదవీబాధ్యతలు నిర్వహించిన కొత్తపల్లి నర్సింహా హైదరాబాద్‌లోని కంట్రోల్ రూంకు మంగళవారం బదిలీపై వెళ్లారు. నూతన జిల్లాల నేపథ్యంలో నియోజకవర్గంలో నూతనంగా సదాశివనగర్, ఇదివరకు ఉన్న ఎల్లారెడ్డి పోలీసు సర్కిళ్లను కలుపుకొని కామారెడ్డి రూరల్ డీఎస్పీ కార్యాలయాన్ని ఎల్లారెడ్డిలో గత ఏడాది దసరా పండగను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాలతో ప్రారంభించారు. నూతన డీఎస్పీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి నర్సింహా ఏడాది గడవకముందే బదిలీపై హైదరాబాద్‌లోని కంట్రోల్ రూంకు వెళ్లారు. కాగా ఇటీవల డీఎస్పీపై సర్కిల్ పరిధిలోని ఓ ఎస్సై వ్యవహారం, పోలీసు అధికారులు,సిబ్బందికి పదుల సంఖ్యలో మెమోలు జారీ చేయడం తదితర అంశాలు కూడా బదిలీకి కారణమయినట్లు విశ్వసనీయ సమాచారం.బదిలీపై వెళ్లిన డీఎస్పీ స్థానాన్ని భర్తీ చేయాల్సి ఉంది.

పుట్టిన శిశువుకు ముర్రుపాలు పట్టాలి: ఎంపీపీ

ఎల్లారెడ్డి టౌన్ : పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఎంపీపీ నక్కగంగాధర్ తెలిపారు. మంగళవారం మండలంలోని వెలుట్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శిశువుకు కావాల్సిన పోషక మరియు రోగనిరోధక శక్తి తల్లిపాల ద్వారా మాత్రమే అందుతాయని స్పష్టం చేశారు. తల్లిపాల వల్ల శిశువు పూర్తిఆరోగ్యంగా ఉంటుందన్నారు.

హలో..హలో..

గాంధారి మండల అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్	:	9491036931
ఎంపీపీ	:	9704280777
ఎంపీడీవో	:	9440394281
ఏవో	:	7288894610
ఎస్సై	:	9440795465
ఎంఈవో	:	9440888023

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరు కోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ఫ్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతేన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరి తలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్ -ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

రంగు వేయండి



బొమ్మ గీయండి




టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I could-n't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

చుక్కలు కలపండి




నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?

రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.


దారి కనుక్కోండి



చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు


చెప్పగలరా? : జాబిలి

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క

మొఖం చాటేసిన మేఘం..

అన్నదాత ఆగం

● ఎండుతున్న పంటలు



(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లాలో సగటు వర్షపాతం ఇప్పటి వరకు నమోదు కాలేదు. జిల్లా అంతటా సగటు వర్షపాతం కంటే తక్కువగానే ఉన్నాయి. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 3లక్షల 13వేల 517 ఎకరాల్లో సాగు చేశారు. ఈ సంవత్సరం 4.89లక్షల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేశారు. నిర్ణయించిన లక్ష్యంలో 72 శాతం మాత్రమే సాగు అయింది. జిల్లాలో ఇప్పటి వరకు ఒకలక్షా 40వేల ఎకరాల్లో వరి సాగు అయింది. జిల్లాలో 2లక్షల 2వేల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేశారు. నిర్ణయించిన లక్ష్యంలో కేవలం 69 శాతం మాత్రమే ఈ ఖరీఫ్‌లో సాగు అయింది. జిల్లాలో సోయాబిన్ ఒకలక్షా 50వేల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేయగా ఒకలక్షా 3వేల ఎకరాల్లో మాత్రమే సాగు అయ్యింది. నిర్ణయించిన లక్ష్యంలో 77 శాతం మాత్రమే పంటలు వేశారు. మొక్కజొన్న 42వేల ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా వేయగా కేవలం 39 వేల ఎకరాల్లో మాత్రమే సాగు అయ్యింది. నిర్ణయించిన లక్ష్యంలో 90 శాతం వేశారు. వీటితో పాటు ఇతర పంటలను సాగు చేశారు. జూన్, జూలై నెలల్లో వర్షాల మీద ఆధారపడి ఈ పంటలు వేశారు. జూన్‌లో ఒక మోస్తారు వర్షం పడిన జూలై నెలలో మాత్రం అంతగా పడలేదు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం జిల్లాలో జూన్ నెలలో 15 సెంటీమీటర్ల వర్షం పడాలి. జిల్లా అంతటా 150 మిల్లీమీటర్ల వర్షం పడితేనే పంటలకు సరిపోతుంది. ఆ నెలలో 120 మిల్లీమీటర్లకు మించలేదు. జూలై నెలలో ప్రతిరోజు సగటున ఒక సెంటీమీటర్ వర్షం పడాలి. నెల అంతా కలిపి 30 సెంటీమీటర్లు పడాలి. జిల్లాలో ఈ రెండు నెలలు కలిపి కేవలం 31.3 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే పడింది. ఈ పంటలపై వర్షాభావ ప్రభావం తీవ్రంగా కనిపిస్తుంది.

వాతావరణ శాఖ సమాచారం ప్రకారం జిల్లాలో మొత్తం వర్షం జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలు కలిపి 93 సెంటీమీటర్ల వర్షం పడాలి. జిల్లాలో రెండు నెలలకు మాత్రం తక్కువగా పడింది. ఆగస్టు నెల మొదలైంది. ఈ నెలలో సగటు వర్షపాతం 30 సెంటీమీటర్లు పడాలి. జూలై నెలలో 15 సెంటీమీటర్లు సగటున వర్షం పడాలి. ఇలా పడితేనే పంటలకు ఉపయోగం ఉంటుంది. రెండు పంటలకు నీరు అందుతుంది. జిల్లాలో ప్రస్తుతం వేసిన వరి, మొక్కజొన్న, సోయాపంటలకు సాగు నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నిజాంసాగర్, ఎస్సారెస్పీ, గుత్ప, అలీసాగర్, లక్ష్మికాలువల ద్వారా సాగు నీరు అందుతదని పంటలు వేసిన రైతులకు ప్రస్తుతం చుక్కలు కనిపిస్తున్నాయి. వేసిన పంటలకు నీళ్లు అందక పొలాలు నెర్రలు బారుతున్నాయి. కొన్నిచోట్ల ఎండిపోతున్నాయి. సోయా పంటకు కావాల్సిన నీరు అందడం లేదు. జిల్లాలో గత పది రోజులుగా గట్టి వర్షం ఎక్కడా పడలేదు. నామమాత్రం పడటం వల్ల జిల్లాలోని మొక్కజొన్న, సోయా, వరిపంటలకు ఉపయోగపడటం లేదు. ప్రాజెక్టుల క్యాచ్‌మెంట్ ఏరియా అయిన మహారాష్ట్రలో సైతం వర్షాలు పడలేదు. అక్కడ కూడా ఇలాంటి పరిస్థితే ఏర్పడింది. వర్షాలు పడకపోవడం వల్ల గోదావరికి వరద రాకపోవడంతో మహారాష్ట్రలోని ఏ ప్రాజెక్టులో కూడా నీరు చేరలేదు. జిల్లాలోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్ ప్రాజెక్టులలో విడుదల చేసేందుకు కావాల్సిన నీళ్లు లేవు. నిజాంసాగర్ ఆయకట్టు పరిధిలోని వరి పొలాలను రక్షించేందుకు తక్షణమే సింగూరు జలాలను విడుదల చేయాలని గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేస్తున్నారు. రైతుల పంటలను కాపాడాలని కోరుతున్నారు. వర్షాలు బాగా పడకపోవడంతో భూగర్భ జలాల వినియోగం భారీగా పెరిగింది. జిల్లాలో నెలరోజుల పాటు బాగా పోసిన బోర్లు కూడా వినియోగం పెరగడంతో గత వారం రోజుల నుంచి నీళ్లు తగ్గాయి. భూగర్భ జలాలు తగ్గిన కొద్దీ బోర్లకింద సాగు చేసిన పంటలకు నీళ్లు అందడం లేదు. ఒకేసారి భూగర్భ జలాలు తగ్గి వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎలాగైనా పంటలు కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాగే మరో 15రోజుల పాటు కొనసాగితే వేసిన పంటలు కూడా చేతికొచ్చే పరిస్థితి ఉండదని వ్యవసాయ అధికారులే అంచనా వేస్తున్నారు. రైతులకు ఈ వాతావరణం ఉంటే పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం ఉండదు. రెండు భారీ వర్షాలు పడితే తప్ప ఈ పంటలను కాపాడే పరిస్థితి ప్రస్తుతం జిల్లాలో లేదు. ప్రభుత్వం 9గంటల కరెంటు అవసరం ఉన్నచోట అందిస్తున్నా రైతులు వినియోగించుకోని పరిస్థితి ప్రస్తుతం ఏర్పడుతుంది. భూగర్భ జలాలు తగ్గడంలో 6గంటలు మించి ఎక్కువ మంది రైతులు వినియోగించడం లేదు. వర్షాలు భారీగా పడి భూగర్భ జలాలు పెరిగితే రైతులు 9గంటలు లేదా 24 గంటలు ఇచ్చినా వినియోగించుకునే పరిస్థితి జిల్లాలో ఉంది. వర్షాలు ఈ నెలలో భారీగా పడితే తప్ప జిల్లాలోని రైతుల పంటలు చేతికొచ్చే అవకాశం లేదు. ప్రస్తుతం పడుతున్న వర్షాల వల్ల ఆరుతడి పంటలకు కొంత ఉపయోగకరమేనని జేడీఏ వాజిద్ హుస్సేన్ తెలిపారు. వరిపంటకు మాత్రం కష్టమేనని ఆయన వివరించారు.

సాగునీటి విడుదలకు

పెరుగుతున్న డిమాండ్

ఆర్మూర్ : వర్షాలు కరువకపోవడంతో ప్రాజెక్టులో ఉన్ననీటి విడుదలకు డిమాండ్ పెరుగుతోంది. ఎండుతున్న పంటలను రక్షించుకోడానికి నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు. శ్రీరాంసాగర్‌లో లక్ష్మీ ఎత్తిపోతల లిఫ్టు పూర్తయింది. లక్ష్మీ కాలువ కింద 36756 ఎకరాల ఆయకట్టు ఉంది. లక్ష్మీకాలువ హెడ్ రెగ్యులేటర్ ఎగువ భాగంలో ఉండేది. ప్రాజెక్టులో 1065 అడుగుల స్థాయిలో నీరుంటేనే లక్ష్మీకాలువకు నీరందేది. లక్ష్మీకాలువ హెడ్‌రెగ్యులేటర్ ఎగువ భాగంలో ఉన్నందున కాల్వకు నీరందించడానికి కింద భాగంలో లిఫ్టు నిర్మించారు. 1045 అడుగుల స్థాయిలో నీరున్నప్పటికీ లిఫ్టు లక్ష్మీకాలువకు నీరందిస్తుంది. ఈ లిఫ్టులో నాలుగు మెటార్లు బిగించారు. వాస్తవానికి 2007 పనులు ప్రారంభించినా పనులు పూర్తికాలేదు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అదనంగా నిధులు మంజూరు చేయించి లిఫ్టు పనులు పూర్తి చేయించారు. మూడు మోటార్లు ఇదివరకే బిగించగా, తాజాగా మరో మోటారు బిగించడం పూర్తయింది. దీనిని ట్రయల్ రన్ చేస్తే ఆయకట్టుకు నీరందే అవకాశముంది. సోమవారం నాలుగో మోటార్ ట్రయల్ రన్ చేస్తారని సమాచారం వచ్చింది. కానీ ఎందుకో మళ్లీ వాయిదా వేశారు. ప్రస్తుతం వర్షాభావం ఏర్పడినందున ఈ పరిస్థితుల్లో లక్ష్మీ నీరు అందిస్తే ఎంతో ఆదుకున్నట్లయ్యేది. ఈనీటి కోసం బాల్కొండ నియోజకవర్గ రైతులు ఎదురు చూస్తున్నారు. కాకతీయ కాలువ లికేజీ నీటితో కాలువ వెంట ఉన్న గ్రామాల రైతులు వ్యవసాయం చేసేవారు. కాకతీయ కాలువ లీకేజీలను ఐదేళ్ల కిందట బంద్ చేసి రైతుల నోట్లో మట్టికొట్టారు. అప్పుడప్పుడు కాకతీయ కాలువకు నీరు వదిలితేనే రైతులు తమ పంటలకు సాగునీరందించుకునే పరిస్థితి ఏర్పడింది. 15 రోజుల కిందట జగిత్యాలకు తాగు నీరందించడానికి కొద్దిగా నీరు విడుదల చేశారు. మళ్లీ విడుదల చేయడం లేదు. కాకతీయ కాలువ మరమ్మతు పనులు జరుగుతుండడంతో నీరు విడుదల చేయడానికి అవకాశం లేకుండాపోయింది. మరమ్మతు పనులు బంద్ చేసి నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

● సింగూరు నీటి విడుదల కోసం..

నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా సింగూరుకు నిర్మించారు. ఆ తర్వాత జంట నగరాలకు తాగునీరందించడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రతినెలా కొంత నీరు విడుదల చేస్తామనే ఒప్పందం ఉంది. దీని ప్రకారం నీరు విడుదల చేయడం లేదు. సింగూరు నుంచి జంటనగరాలకు తాగునీరందించడమే గాక తాజాగా మెదక్, సంగారెడ్డి జిల్లాలకు సాగునీరందించడానికి కాలువలు తవ్వారు. కాలువల ద్వారా గత సంవత్సరం సాగునీరు కూడా అందించారు. కొత్తగా సాగునీరందించి అక్కడి రైతుల మనసు గెలుచుకోవడానికే ప్రయత్నాలు జరుగుతున్నాయే తప్ప నిజాంసాగర్ చివరి ఆయకట్టు రైతుల ప్రయోజనాలు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. సింగూరు లో 18.5 టీఎంసీల నీరున్నందున కనీసం ఐదు టీఎంసీలు విడుదల చేస్తే జిల్లా రైతులను ఆదుకున్నట్లవ తుంది. వర్షాలు కురవనందునే రైతులు ప్రాజెక్టు నీటి కోసం పట్టుబడుతున్నారు. ఇప్పటికే నాట్లు వేసుకున్న రైతులు వర్షాలు లేక పంటలు ఎండిపోతుండటంతో ఆందోళన చెందుతున్నారు.

10న పోచంపాడ్‌కు రానున్న సీఎం

- ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన
- భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న సీఎం
- నేడు జిల్లాకు రానున్న మంత్రి హరీష్‌రావు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

సీఎం కేసీఆర్ జిల్లాకు రానున్నారు. ఎస్సారెస్పీ పునరుజీవ పథకానికి, కాలువల ఆధునికీకరణ పనులకు ఈనెల 10న శంకుస్థాపన చేయనున్నారు. పోచంపాడ్ వద్ద రైతులతో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని హైదరాబాద్‌లో భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించారు. ఈ సభకు ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని అన్ని జిల్లాలకు చెందిన రైతులందరు పాల్గొననున్నారు. పోచంపాడ్ వద్ద ఖాళీగా ఉన్న ప్రదేశంలో ఈ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. ఈ విషయాన్ని ఎస్సారెస్పీ ఇంజనీర్లతో మంగళవారం సీఎం స్వయంగా ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. సీఎం రాక సందర్భంగా నేడు అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు ఎస్సారెస్పీ, పోచంపాడ్ వద్ద ఏర్పాట్లను పరిశీలించనున్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఇక మహర్ధశ పట్టనుంది. రివర్స్ పంపింగ్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నింపేందుకు ఎస్సారెస్పీ పునర్జీవ పథకంను వెయ్యి కోట్లతో సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులన్నీ పూర్తయితే కాళేశ్వరం నుంచి గోదావరి నీటిని లిఫ్ట్‌ద్వారా పంపిణీ చేయనున్నారు. మేడిగడ్డ నుంచి పైప్‌లైన్ ద్వారా ఎల్లంపల్లికి పంపిణీ చేస్తారు. అక్కడి నుంచి కడెం, సదర్‌మాట్ ప్రాజెక్టుల ద్వారా ఎస్సారెస్పీకి పైప్‌లైన్‌లు వేస్తారు. వాటి ద్వారా ఎస్సారెస్పీని నింపుతారు. ఈ ప్రాజెక్టు పరిధిలో రెండు పంటలు పండే విధంగా నీటిని పంపిణీ చేయనున్నారు. గోదావరికి మహారాష్ట్ర నుంచి వరద రాకున్నా కాళేశ్వరం వద్ద వచ్చే నీటి ద్వారా ఈ ప్రాజెక్టును నింపుతారు. ఈ ప్రాజెక్టు పరిధిలోని నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, కరీంనగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, పెద్దపల్లి, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల పరిధిలోని 14.3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ఈ పథకంను డిజైన్ చేశారు. ఎస్సారెస్పీ పరిధిలోని కాలువలను కూడా ఆధునీకరించనున్నారు. వీటి కోసం వెయ్యి కోట్ల రూపాయలను సీఎం కేసీఆర్ మంజూరు చేశారు. ఈ పథకం కూడా అదే రోజు శంకుస్థాపన చేయనున్నారు. ఎస్సారెస్పీకి ఈ రెండు పథకాల ద్వారా 2వేల కోట్లను వెచ్చిస్తున్న ప్రభుత్వం అదేరీతిలో రైతుల్లో నమ్మకం కలిగించేందుకు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఆయకట్టు పరిధిలోను రైతులను తరలించే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రాజెక్టుకు ఏ విధంగా నీటిని తరలిస్తామో సీఎం కేసీఆర్ ఆ బహిరంగ సభలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో సభను భారీగా ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సభ కోసం స్థలం పరిశీలించేందుకు మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు నేడు పోచంపాడ్‌కు వచ్చి పరిశీలించనున్నారు. స్థలంతో పాటు సీఎం కేసీఆర్ ఎక్కడెక్కడ తిరుగుతారో ఆ ప్రాంతాలను పరిశీలిస్తారు. హెలిప్యాడ్‌తో పాటు వాహనాలు ఆపే స్థలాలను పరిశీలిస్తారు. అనంతరం అధికారులతో మంత్రి హరీష్‌రావు సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. శంకుస్థాపన ప్రాజెక్టు వద్ద చేస్తే బహిరంగ సభను గతంలో పుష్కరాల సందర్భంగా వాహనాలు నిలిపేందుకు వినియోగించిన ప్రాంతంలో నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ఆ ప్రాంతంలో 25 ఎకరాల స్థలం ఉండటంతో దానినే ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఆ ప్రాంతం చుట్టుపక్కల కూడా కొంత స్థలం ఉండటం వల్ల దాన్ని చదును చేసి సభకు అనుకూలంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలుస్తుంది. ఎస్సారెస్పీ నిర్మించినప్పటి నుంచి ప్రతీ సంవత్సరం ఒకేరీతిలో వరదలు రాకపోవడం కొన్నిసార్లు ప్రాజెక్టు నిండకపోవడం వల్ల సీఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. పలు దఫాలు ఎస్సారెస్పీ ఇంజనీర్లతో, నిపుణులతో చర్చలు జరిపిన తర్వాతనే ఈ పథకానికి రూపకల్పన చేసినట్లు తెలుస్తుంది. ప్రతి సంవత్సరం కాళేశ్వరం నుంచి 500 టీఎంసీల నీటి వరకు వృథాగా గోదావరి ద్వారా వెళ్లి సముద్రంలో కలుస్తోంది. త్రివేణి సంగమం అయిన మానేరు, గోదావరి, ప్రాణహిత ఈ మూడు నదులు కాళేశ్వరం వద్ద కలుస్తాయి. గోదావరి, మానేరుకు వరద రాకున్నా ఒక ప్రాణహిత నదీ ద్వారానే 350 టీఎంసీల వరకు వరద నీరు వచ్చి గోదావరిలో ప్రతీ సంవత్సరం చేరుతుంది. మహారాష్ట్రలోని పెనుగంగ, వార్ధా నదులు కలిసి కొమురంభీం ఆసీఫాబాద్ జిల్లా పరిధిలోని సిర్పూర్ మండలం వద్ద రెండు నదులు కలుస్తాయి. అక్కడి నుంచి ఆ నది ప్రాణహితగా మారి ప్రవహిస్తుంది. మహారాష్ట్రలోని అడవుల్లో ప్రతి సంవత్సరం భారీ వర్షాలు పడటం వల్లనే ప్రాణహిత నదికి ఈ వరదలు వస్తున్నాయి. ఏ సంవత్సరం కూడా 300 టీఎంసీల నీళ్లకు తక్కువగా వరద రాలేదు. కాళేశ్వరం కింది భాగంలో ఇంద్రావతి నదీ కూడా మహారాష్ట్ర, ఛత్తీష్‌ఘడ్ నుంచి వచ్చే అక్కడే కలుస్తుండటంతో ప్రతియేటా వందలాది టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఈ నీటిని సద్వినియోగం చేసుకునేందుకే ప్రాజెక్టుల రీడిజైన్ పేరున సీఎం కేసీఆర్ కాళేశ్వర పథకాన్ని చేపట్టారు. ఆ పథకం ద్వారా మల్లన్నసాగర్ వరకు తీసుకువచ్చి నిజాంసాగర్‌ను నింపే విధంగా డిజైన్ చేశారు. దానితో పాటు ఇంకా ఎక్కువగా నీటి ప్రవాహం అక్కడ ఉండటంతో ఈ ఎస్సారెస్పీ పునర్జీవ పథకానికి సీఎం శ్రీకారం చుడుతున్నారు. ఈ పథకం పైప్‌లైన్ ద్వారా, విద్యుత్‌పై ఆధారపడి ఉండటం వల్ల త్వరగా నిర్మాణం చేస్తే నిర్ణయించిన విధంగా ఆయకట్టుకు తాగు, సాగునీరు అందే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ అంతా శస్యశామలం అయ్యే అవకాశం ఉంది. రైతులు ఇప్పటికే పనులు ఎప్పుడెప్పుడు చేపడతారా.? అని ఎదురు చూస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 5



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్టు23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వర్షించని మేఘం..

ముందుకు సాగని హరితహారం !

- ఎండిపోతున్న నాటిన మొక్కలు
- వర్షాలు లేక మరికొన్ని చోట్ల గుంతలు తవ్వి వదిలేసిన వైనం

ఆంధ్రజ్యోతి, కామారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని వర్షం దెబ్బతీస్తుంది. సీజన్ మొదట్లో వర్షాలు కురవడంతో హరితహారం కార్యక్రమం కింద అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటుతూ వచ్చారు. కొన్ని రోజులుగా జిల్లాలో వర్షం జాడ లేకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. మరికొన్ని చోట్ల నర్సరీల్లోనే మొక్కలు వాడిపోతున్నాయి. మొక్కలు నాటేందుకు గుంతలు తీసినా, వర్షాలు లేకపోవడంతో అలాగే వదిలేశారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు హరితహారంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. జిల్లాలో మూడో విడత హరితహారం కింద 1.35 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటివరకు 86 లక్షల మొక్కలు మాత్రమే నాటారు. వర్షాలు లేకపోవడంతో్ల జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకుంటామో లేదోనని అధికారుల్లోనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

● 15 రోజులుగా జాడ లేని వర్షం..

కామారెడ్డి జిల్లాలో 15 రోజులుగా చినుకు జాడ లేకుండా పోయింది. వర్షాకాలం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెరువులు, కుంటల్లోకి నీరు చేరడం లేదు. గత సంవత్సరం జూలై చివరి వారం ఆగస్టులో వర్షాలు కురవడంతో రైతులు విస్తారంగా పంటలు సాగు చేయడమే కాకుండా ప్రభుత్వం హరితహారం కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సారి అప్పుడప్పుడు చెదరుమదురు వర్షాలే తప్ప జిల్లాలో ఇప్పటికీ భారీ వర్షాలు కురిసిన జాడ లేదు. 15 రోజుల నుంచి చినుకు జాడే కనిపించడం లేదు. ఫలితంగా వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మూడో విడత హరితహారం కింద నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. మరికొన్ని చోట్ల మొక్కలను నాటేందుకు గుంతలు తీసి సిద్ధం చేసుకున్నా వర్షాలు లేకపోవడంతో వదిలేస్తున్నారు. వర్షాలు కురిసిన అనంతరం మొక్కలను నాటాలని, అప్పటివరకు కార్యక్రమాన్ని నిలిపేయాలని అధికారులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. దీంతో వర్షాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. వరుణుడు ఎప్పటికి కరుణించేనో మరి.

● లక్ష్యంలో సగం పూర్తి..

రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్ర తిష్టాత్మకంగా చేపడుతోంది. ఇందుకు కోట్లాది నిధులు ఖర్చు చేస్తోంది. ఇలా రెండు విడతలుగా హరిహారం కార్యక్రమం చేపడుతూ వచ్చారు. ఈ యేడు మూడవ విడత కింద కామారెడ్డి జిల్లాలో 1.35 కోట్ల మొక్కలను నాటాలని అధికార యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని 20 రోజల క్రితం జిల్లాలో ప్రారంభించారు. వర్షాలు అడపదడపగా పడుతుండడంతో మొక్కలు నాటుకునే అవకాశం ఉంటుందని ఇప్పటివరకు అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలను నాటుతూ వచ్చారు. లక్ష్యంలో సగానికిపైగా మొక్కలను అధికారులు నాటించారు. కానీ 15 రోజులుగా జిల్లాలో చిరుజల్లులు లేకపోవడంతో నాటిన మొక్కలు కాస్త ఎండిపోతున్నాయి. మరి కొన్ని చోట్ల నాటిన మొక్కలకు ట్రీగార్డ్‌లను ఏర్పాటు చేయకపోవడంతో పశువులు తినేస్తున్నాయి. ఇలా హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కలను రక్షణ లేకుండా పోతుంది. వర్షాలు లేకపోవడంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆపేసినట్లు తెలుస్తుంది.

● ఉపాధిహామీకి హరితహారం అనుసంధానం..

హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటేందుకు, నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకథంతో హరితహారం కార్యక్రమాన్ని అనుసంధానం చేసింది. ఇందులో భాగంగా ఉపాధిహామీ కూలీలతో గుంతలను తీయించడం, మొక్కలను నాటించడం, నాటిన మొక్కలకు రక్షణ ఏర్పాటు చేయడం, నీరు పోయడం వంటి పనులను అప్పగించారు. వర్షాభావ పరిస్థితులతో ఈ ఉపాధిహామీ అనుసంధానం హరితహారం మొక్కలకు కొద్ది మేలు చేకూర్చినట్లు అయింది. నాటిన మొక్కలకు కూలీల చేత నీరు పోయించడమే కాకుండా పర్యావేక్షణ చేయించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో వాటర్ ట్యాంకుకు రూ.500ల వరకు ఇచ్చి మొక్కలను కాపాడే ప్రయత్నం చేశారు. అదే విధంగా అధికారులు సైతం మొక్కలను కాపాడేందుకు పలు ప్రయాత్నాలు చేస్తున్నారు.



కామారెడ్డి మొక్కలు నాటేందుకు తవ్వి వదిలేసిన గుంతలు

హామీలకే పరిమితం.. బయోమెట్రిక్ విధానం

ఎల్లారెడ్డి టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల్లో పారదర్శకతను తీసుకొచ్చి నిబంధనలు ఉల్లంఘించకుండా బయోమెట్రిక్ విధానంతో చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఇచ్చిన హామీ.. అమలుకు నోచుకోలేకపోతోంది. ఉపాధ్యాయులు తమ విధులపై నిర్లక్ష్యం చేయకుండా బయోమెట్రిక్ విధానంలో చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొదట అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేయాలని భావించినా నిర్వాహణ భారంతో మొదటి విడత కింద కేవలం ఉన్నత పాఠశాలల్లోనే ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి జిల్లాలోని 184 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలను అమర్చడం, గదుల్లో సీసీ కెమెరాలు బిగించడం వంటి చర్యలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పినా.. అవి ఆచరణకు నోచుకోకుండానే పోయాయి.

● జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు ఇలా..

కామారెడ్డి జిల్లాలో మొత్తం 1062 పాఠశాలలు ఉండగా అందులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు 702, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు 131, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 184, మిగతావి కేజీబీవీ, మోడల్ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో సుమారుగా లక్షమంది విద్యార్థులు 1వ తరగతి నుండి 9వ తరగతివరకు విద్యనభ్యసిస్తున్నారు. వీటిల్లో సుమారుగా 4వేల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. అయితే ఈ బయోమెట్రిక్ విధానం పూర్తి స్థాయిలో అమలు చేస్తే పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు శాతం పెరుగుతుందని భావిస్తున్నారు.

బయోమెట్రిక్ విధానం అమలైతే ఇలా..

బయోమెట్రిక్ విధానంతో ఉపాధ్యాయుల హాజరు నమోదు ప్రక్రియ ప్రారంభమైతే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బయోమెట్రిక్ యంత్రాలు బిగింపు కానున్నాయి. ఇప్పటికే ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2019 ఉన్నత పాఠశాలల్లో యంత్రాల బిగింపు కోసం రూ.10కోట్లు మంజూరయ్యాయి. దీంతో ఉపాధ్యాయుల వేలి ముద్రలు సేకరించి బయోమెట్రిక్‌కు ఉపయోగపడే కార్డులను అందజేయనున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు వచ్చేటప్పుడు సాయంత్రం పూట వెళ్ళేటప్పుడు ఈ బయోమెట్రిక్‌లో తమ హాజరు నమోదు చేసుకోవాలి. ఉపాధ్యాయులు విధులకు ఆలస్యంగా వస్తే రెండుసార్లు అవకాశం ఇచ్చి మూడోసారి కూడా ఆలస్యంగా వస్తే క్యాజువల్ లీవ్ (సీఎల్) పడేలా ప్రత్యేక సాఫ్ట్‌వేరును రూపొందించారు. అయితే ఇంతకుముందు సెలవు లెటర్ ఇచ్చి రిజిస్టర్‌లో పెట్టి ఎవరైనా అధికారులు తనిఖీకి వస్తే అప్పటికప్పుడు తేదీ వేసి సీఎల్ పెట్టేవారని తిరిగి మరుసటి రోజు వచ్చి సంతకాలు పెట్టేవారనీ, కొంతమంది ఉపాధ్యాయులు ఏకంగా 'నువ్వొకరోజు.. నేనొకరోజు' అంటూ వంతులావారిగా విధులకు ఎగనామం పెట్టేవారనే ఆరోపణలు ఉండేవి. బయోమెట్రిక్ అమల్లోకి వస్తే ఇలాంటి వాటికి చెక్ పెట్టే అవకాశముంది.

● ఉపాధ్యాయుల హాజరుశాతంపై పర్యవేక్షణ..

మారుమూల పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు బయోమెట్రిక్‌తో చెక్ పడనుంది. దీంతో కొంతమంది ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు హాజరుకాలేక సమయపాలన పాటించడం లేదని వస్తున్న తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ఇకపై అలాంటి ఆరోపణలకు తావునివ్వకుండా విధుల నిర్వహణ, తరగతి గదుల్లో భోదన , హాజరుశాతం తదితర అంశాల పట్ల పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం బయోమెట్రిక్ విధానానికి మొగ్గు చూపినా లోపం ఎక్కడ జరిగిందోగానీ ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. బయోమెట్రిక్ విధానం అమలు విషయంలో తమకు ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలూ రాలేదని జిల్లా విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఈ విద్యాసంవత్సరం ఆరంభం నుండే మొదటి విడతలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న విషయం వాస్తవమే అయినా ఇప్పటి వరకు తమకు ఎలాంటి ఆదేశాలూ రాలేదని పేర్కొంటున్నాయి. బయోమెట్రిక్ విధానాన్ని మొదట్లో కొన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించిన నేపథ్యంలో ఈ విధానం అమలు విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

'సింగూరు జలాలు విడుదల చేసేంత వరకూ ఉద్యమిస్తాం'

రుద్రూరు: సింగూరు జలాలు నిజామాబాద్ జిల్లా రైతుల హక్కు అని, సింగూరు జలాలను విడుదల చేసేంత వరకూ ఉద్యమిస్తామని బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా రుద్రూరు మండల కేంద్రంలో వర్ని, రుద్రూరు, కోటగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టుకు సింగూరు జలాల విడుదల అంశంలో ఉమ్మడి జిల్లా మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న పోచారం మాటలు చెప్పడం తప్ప ఆచరణలో చేసి చూపడంలో విఫలమవుతున్నారన్నారు. సింగూరు జలాలను నిజాంసాగర్‌కు విడుదల చేయిస్తానన్న హామీని సభలకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. సింగూరులో 8టీఎంసీల వాటా ఉన్నప్పటికీ ఎందుకు విడుదల చయడంలేదని ఆయన ప్రశ్నించారు. నీటిని తీసుకోవడంలో మంత్రి అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇది రైతులపై వివక్షేనని ఆయన మండిపడ్డారు. వర్షాలు కురవక, సాగర్‌లో నీరులేక ఆయకట్టు కింద వరినాట్లు వేసుకున్న రైతులు పంటలు ఎండిపోతుండటంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం కానున్నాయని, భవిష్యత్‌లో రైతులు ఎలాంటి అఘయిత్యాలకు పాల్పడినా జిల్లా మంత్రి, ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కూనిపూర్ రాజిరెడ్డి, బాన్సువాడ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు రాణంపల్లి శంకర్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కర్లంసాయిరెడ్డి, స్థానిక సర్పంచ్ ఇందూరిచంద్రశేఖర్, నాయకులు భారీ, వెంకట్‌గౌడ్, బర్లసాయిలు, కుర్లెపుగంగాధర్, కార్తీక్, పార్వతిప్రవీణ్, శంకర్‌పటేల్, సుదర్శన్, తోటసంగయ్య, తోటఅరుణ్, నారాయణరావుపటేల్, సైకిల్‌ముజీబ్, అడపసాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి - సంగారెడ్డి జిల్లాల జలవిద్యుత్ కేంద్రాల డీఈగా శ్రీకాంత్

నిజాంసాగర్: కామారెడ్డి-సంగారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్, సింగూరు హైడ్రోపవర్‌స్టేషన్ (జలవిద్యుత్‌కేంద్రం) డీఈగా శ్రీకాంత్‌ను నియమిస్తు విద్యుత్ సౌధ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. కొన్నేళ్లుగా జల విద్యుత్ కేంద్ర ఏడీఈగా పనిచేసిన శ్రీకాంత్‌కు పదోన్నతి లభించడంతో నిజాంసాగర్, సింగూరు హైడ్రోపవర్‌స్టేషన్ డీఈగా నియమించారు. ఆయన నిజాంసాగర్ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ సింగూరు కేంద్రాన్ని కూడా పర్యవేక్షిస్తారు. నిజాంసాగర్ ఏడీఈగా ఎవ్వరిని నియమించలేదు. ఇన్‌చార్జి ఏడీఈగా ఏఈ శ్రీచంద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. డీఈ శ్రీకాంత్ నిజాంసాగర్ మండలం సింగీతం వాస్తవ్యుడు.

ఒక్కటైన ప్రేమజంట

రుద్రూరు: మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన నారోజిశ్రీకాంత్, రుద్రూరు జేఎన్‌సీకాలనీకి చెందిన మౌనిక గత మూడు సంవత్సరాలుగా ప్రేమించుకున్నారు. ఇటీవలే పెద్దలు ఒప్పుకోకపోవడంతో వీరి కులం వేరు కావడంతో వివాహం చేసుకునేందుకు హైదరాబాద్‌కు పారిపోయారు. శ్రీకాంత్ కుటుంబ సభ్యులు తమ పెళ్లి చేస్తామని తిరిగి ఇంటికి తీసుకొచ్చారు. తర్వాత శ్రీకాంత్ కుటుంబ సభ్యులు మౌనిక కులం వేరు కావడంతో పెళ్లికి నిరాకరించారు. దీంతో సోమవారం మౌనిక తల్లితో కలిసి నారోజిశ్రీకాంత్ ఇంటి ఎదుట నిరసన చేపట్టింది. శ్రీకాంత్‌తో పెళ్లి చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగింది. మంగళవారం విషయం తెలుసుకున్న పోలీసులు ఇరువురి కుటుంబసభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. శ్రీకాంత్ మైనర్ కావడంతో రెండు సంవత్సరాల వరకు పెళ్లికి ఆగాలని ఇందుకోసం సీఐ శేఖర్‌రెడ్డి, ఎస్సైలు అనిల్‌రెడ్డి, అంజయ్య సమక్షంలో ఒప్పందపత్రం రాయించారు. తల్లిభాగ్యశ్రీ మాట్లాడుతూ తమ కూతురును కులం తక్కువని పెళ్లికి శ్రీకాంత్ తల్లిదండ్రులు నిరాకరించడం ఎంత వరకు సమం జసమని ప్రశ్నించింది. ఈ కార్యక్రమంలో బంగారుసాయిలు, అశోక్‌కాంబ్లే, బి.రాములు, బి.లక్ష్మణ్, తదితరులున్నారు.

రైతు సమాచారం

గ్లైరిసిడియా మొక్కల పెంపకం..

సేంద్రియ వ్యవసాయానికి ఊతం



పొలం గట్లపై పెరిగిన గ్లైరిసిడియా చెట్లు

ఆర్మూర్‌రూరల్: పంటల సాగులో రసాయనిక ఎరువులు తగ్గించాలని, సేంద్రియ ఎరువులను వాడాలని వ్యవసాయాధికారులు కొంతకాలంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ రైతులు సాంప్రదాయ పద్ధతులలోనే వ్యవసాయం చేస్తున్నారు. కొంత మంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలో సేంద్రియ వ్యవసాయ వైపు మొగ్గుచూపుతున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రయోజనకారిగా గ్లైరిసిడియా మొక్కలను నాటాలని అధికారులు సూచిస్తున్నారు. పరంపరగత్ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా క్లస్టర్‌లను ఎంపిక చేసి ఒక్కో క్లస్టర్‌కు మూడు మండలాలకు కలిపి వంద మంది రైతులను ఎంపిక చేసి వారిచే గ్లైరిసిడియ మొక్కలను నాటిస్తున్నారు. ఒక్కొక్క రైతుకు ఎకరానికి 160మొక్కలను అందజేస్తున్నారు. గ్లైరిసిడియ మొక్కలను విరివిగా నాటితే వీటి ఆకులను పచ్చిరొట్ట ఎరువుగా వాడుకోవచ్చు. ప్రభుత్వం గొర్రెలు, మేకలకు దాణాగా గ్లైరిసిడియా మొక్కలను పెంచాలని ఆదేశించింది. గొల్ల, కుర్మ, యాదవ సంఘాల సభ్యులకు ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను అందజేస్తోంది. వీటి పెంపకానికి తప్పనిసరిగా గ్లైరిసిడియా మొక్కలు నాటాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ ఆకులు పాడిపశువులకు పశుగ్రాసంగా కూడా పని చేస్తుంది. ఈ జాతీ మొక్కలకు తెలుగులో మాద్రి అని పిలుస్తారు. ఇవి ప్రధానంగా జీవకంచె మొక్కలుగా పిలువబడుతాయి. వ్యవసాయ క్షేత్రంలో గట్లపై భూమి హద్దుల్లో నాటడం వల్ల చేనుకు కంచెలాగా పని చేస్తోంది. ఈ మొక్కలు పొదల మాదిరిగా ఉండి ఆకు కరివేపాకు ఆకారంలో ఉంటాయి. లేత గులాబీ రంగులో నవంబర్ నెలలో పూలు వస్తాయి. జూన్, జూలై నెలలో మొక్కలు నాటితే జనవరి, ఫిబ్రవరి నెలలో కాయలు వస్తాయి. ఎండిన కాయల నుంచి విత్తనాలను సేకరించి ఒక రోజు నీటిలో నానబెట్టి మళ్లీ విత్తనాలుగా వాడుకోవచ్చు.

మొక్కలతో భూమి సారవంతం..

గ్లైరిసిడియా మొక్కలు పొలం గట్లపై నాటడం వల్ల పెరిగిన చెట్లు రసాయనిక ఎరువులకు ధీటుగా నత్రజని బాస్వరం పోటాషియం పోషకాల స్థాయిని భూమిలో పెంచుతాయి. వీటి లేత కొమ్మలను కత్తిరించి భూమిలో వేయడం వల్ల ఎరువుగా ఉపయోగపడుతాయి. స్థానిక వాతావరణాలకు అనుగుణంగా పెరిగే గ్లైరిసిడియా మొక్కలు సేంద్రీయ వ్యవసాయానికి ఉపయోగపడుతాయి.



పచ్చిరొట్టగా వినియోగం..

గ్లైరిసిడియా ఆకులు పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడుతుంది. పచ్చిరొట్ట ఎరువుగా వాడడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్భానాన్ని పెంచుతుంది. భూమిలో తేమను నిలుపుకునే శక్తిని పెంచుకుంటోంది. ఈ చెట్టు బెరడు ఎలుకలకు విషపు ఎరగా వాడుకుని ఎలుకల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చని వ్యవసాయాధికారి సూచిస్తున్నారు. ఇంతేకాకుండా వీటి ఆకుల రసాయలను కీటక నాశని కరిగా పని చేస్తుంది. ఈ ఆకులు నత్రజని, బాస్వరం, పోటాషియాన్ని అందజేస్తాయి. బహుళ ప్రయోజనకారిగా ఉండే గ్లైరిసిడియా మొక్కలను నాటడానికి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

150 మొక్కలు నాటాం..



గత సంవత్సరం గ్లైరిసిడియా మొక్కలు 150 వరకు నాటాము. ఏపుగా ఎదిగాయి. ఈ ఖరీఫ్‌లో గ్లైరిసిడియా కొమ్మలను, ఆకులను పచ్చిరొట్ట ఎరువులుగా వాడం. రసాయనిక ఎరువుల కంటే చాలా బాగా పనిచేస్తుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. గ్లైరిసిడియ చెట్లు పశువులకు దాణగా కూడా పనిచేస్తాయి.

– కల్లెం మోహన్‌రెడ్డి , రైతు ఆలూర్

భూమి సారవంతమవుతోంది..



గ్లైరిసిడియా మొక్కలు నాటి వీటి ఆకులను భూమిలో వేయడం వల్ల రసాయనిక ఎరువులకు దీటుగా సేంద్రియ ఎరువులను అందిస్తుంది. దీని ద్వారా భూమి సారావంతం అవుతుంది. భూమి క్రమక్షయం నిరోధిస్తుంది. పంటకు కంచెలుగా కూడా రైతులకు ఉపయోగంగా ఉంటుంది. అన్ని విధాలుగా మేలు చేస్తుంది.

– వి.గోపి, వ్యవసాయాధికారి

జర దేఖో



వంతెన కోసం వేసిన మెయిన్ పిల్లర్లు

వంతెన.. ఇంతేనా?

● ఉమ్మెడవద్ద కొనసా..గుతున్న హైలెవల్ వంతెన నిర్మాణం
● ఫిల్లర్లకే పరిమితం, మరి కొన్ని పునాదులకే.. ● నెలాఖరుతో ముగియనున్న గడువు

నందిపేట : నిజామాబాద్- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలను మరింత దగ్గర చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభత్వం గోదావరి నదిపై తలపెట్టిన హైలెవల్ వంతెన నిర్మాణంపనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ నెలాఖరుతో గడువు ముగుస్తున్నప్పటికీ పనుల్లో మాత్రం తీవ్ర జాప్యం జరగుతోంది. పిల్లర్లకే పరిమితమైంది. అందులో కొన్ని పిల్లర్లు పునాదుల స్థాయిలోనే ఉండిపోయాయి. ఇప్పటికీ రోడ్డు పనులు చేపట్టలేకపోయారు. కనీసం భూసేకరణ కూడ చేయలేరు. వర్షాకాలం కనుక గోదావరి వరద ఉధృతి పెరిగితె వంతెన పనులు అంతే ఇక. వాతావరణం సహకరిస్తున్నప్పుడు బ్రిడ్జి నిర్మాణం పనులు ముమ్మరంగా చేయాలని ఆయా జిల్లాల ప్రజలు కోరుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోకేశ్వర్ మండలం పంచగుడి(ప్రస్తుతం నిర్మల్ జిల్లా), నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం చౌడమ్మ కొండూర్ గ్రామాలను అనుసంధానం చేస్తూ గోదావరి నదిపై హైలెవల్ వంతెన నిర్మాణంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 110 కోట్లు కేటాయించింది. ఆదిలాబాద్ ఆర్ అండ్‌బీ శాఖ ఆద్వర్యంలో 18 మాసాల్లో పూర్తి చేస్తామని టెండర్ల ద్వారా దక్కించుకున్న బీవిఆర్ఎస్ కంపెణీ ఫిబ్రవరి 10న అగ్రిమెంట్ చేసుకుంది. ఆగష్టు నెలాఖరుతో గడువు ముగుస్తున్నా పనుల్లో మాత్రం వేగం పెరగడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. సుమారు 520 మీటర్ల పొడవునా వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అందులో 40 మీటర్లకు ఒకటి చొప్పున 12 మెయిన్ పిల్లర్లకు గాను 10 పిల్లర్లు మాత్రమే నిర్మించారు. అవి కూడా అసంపూర్తిగానే ఉన్నాయి. మరో రెండు పిల్లర్ల నిర్మాణం ఇప్పటికీ పునాది స్థాయిలో ఉండిపోయాయి. వీటి నిర్మాణం కోసం గోదావరి రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల బాబ్లీ ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల కావడంతో గోదావరి వరద ఉధృతి పెరిగి అది కాస్త తెగిపోయింది. దీంతో నేరుగా రాకపోకలు బంద్ అయినాయి. అదే తడవుగా పనులు కూడా నిలిపేశారు. అంతే కాకుండా గడువు సమీపిస్తున్నా నేటికి వంతెన నుంచి చౌడమ్మ కొండూర్ మీదుగా నందిపేట వరకు రోడ్డు మార్గం పనులు చేపట్టలేకపోయారు. సర్వే ద్వారా హద్దులు గుర్తించిన అధికారులు కల్వర్టులు వేయలేదు, కనీసం భూ సేకరణ చేయలేదనే విమర్శలు ఉన్నాయి. వర్షాలు కురిస్తే గోదావరి నదిలో వరద ఉధృతి పెరిగితే వంతెన నిర్మాణం పనులు ఇక లేనట్లే. వాతావరణం సహరించినప్పుడు పనులు వేగిరం చేయాలని ప్రజలు కోరుతున్నారు. గడువు ముగిసినా పనులు ముమ్మరంగా చేయించేలా సంబందిత కాంట్రాక్టర్‌పై అధికారులు ఒత్తిడి తేవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదం అంచున ప్రయాణం..

గోదావరి నదిపై హైలెవల్ వంతెన నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగడంతో రెండు జిల్లాల ప్రజలు ప్రయాణించడానికి మళ్లీ నాటు పడవలనే ఉపయోగిస్తున్నారు. నది దాటే సమయంలో బాబ్లీ నీరు విడుదల కావడంతో ప్రజలు ప్రయాణించే నాటు పడవ సుమారు అర కిలో మీటరు దూరం వరకు కొట్టుకుపోయింది. అదృష్టవశాత్తు ఎటు వంటి ప్రమాదం జరుగలేదు. అధిక వర్షాలు కురుస్తే ప్రయాణం ప్రాణ సంకటంగా మారుతోంది.



అసంపూర్తి ఉన్న పనులు

హరితవనం.. రక్షకభట నిలయం!

ఆదర్శంగా నిలుస్తున్న సదాశివనగర్ పోలీస్ స్టేషన్

ఆదర్శం



పోలీస్ స్టేషన్ ఆవరణలో పచ్చదనం

సదాశివనగర్ రూరల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం విజయవంతానికి కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్ నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. పోలీసు స్టేషన్ ఆవరణలో గత రెండు సంవత్సరాలుగా హరితహారంలో 800ల మొక్కలు నాటి వాటిని బిందుసేద్యం ఏర్పాటు చేసి రక్షణ చేపట్టడంతో చెట్లు మంచిగా ఎదిగి పోలీసు స్టేషన్‌కు పచ్చని అందాన్ని తెచ్చిపెట్టాయి. పోలీసు స్టేషన్ చుట్టూ, ముందు భాగంలో వేప, ఉసిరి, బాదం, సపోట,అల్లనేరేడు, జామ చేట్లతో పాటు అందాలనిచ్చే రకరకాల చెట్లను నాటి పెంచడంతో జాతీయ రహదారికి ఆనుకొని ఉండి రోడ్డునా పోయే వారికి పచ్చదనం అంటే సదాశివనగర్ పోలీసు స్టేషన్ ఔరా అనిపించేలా చెట్లు పెంచుతున్న ఎస్సై, సిబ్బందిని చూసే ప్రతిఒక్కరు అభినందించక తప్పదు. ప్రభుత్వం హరితహారం పేరట ప్రతి గ్రామానికి 40వేల మొక్కలు నాటాలని ఒత్తిడి తెస్తు, 40వేల మొక్కలు నాటినట్లు కాకీ లెక్కలు చూయించే ఎన్ఆర్ఈజీఎస్, హరితహారం ప్రత్యేకాధికారులు సదాశివనగర్ పోలీసు స్టేషన్ అవరణలో నాటి పెంచుతున్న మొక్కలను చూసి అయినా తమ పద్దతి మార్చుకోని గ్రామానికి కొన్ని మొక్కలు నాటి రక్షించినట్లయితే తెలంగాణ ప్రభుత్వం ఆశిస్తున్న హరితహారం తప్పక విజయవంతం అవుతుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, పాఠశాలల్లో హరితహారాన్ని నిర్వహిస్తున్న తీరును చూసి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే హరితహారం మరింత విజయవంతం అవడానికి వీలు ఏర్పడుతుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. గతంలో నాటిన 800ల మొక్కల ను పెంచుతూ ఈ సంవత్సరం నూతనంగా పోలీసుస్టేషన్ అవరణలో వంద మామిడి, టేకు, వేప మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యత ఎస్సై నాగరాజు చెపట్టడంతో పోలీసు స్టేషన్‌కు మరింత హరితశోభ సంతరించుకుంటుంది. ఇదే కాకుండా పోలీసు స్టేషన్ అవరణ చుట్టూ పూల మొక్కలు నాటడానికి ప్రణాళికలు చేస్తూ స్టేషన్ వెనుకభాగంలో ఉన్న ఖాళీస్థలంలో మంచి గార్డెన్ ఏర్పాటు చేస్తున్నారు. సంవత్సర కాలంలో వీటి సంరక్షణ చేపట్టి స్టేషన్‌కు కొత్త అందాలను తెచ్చిపెడతామని సిబ్బంది ప్రతినభూని పెంపకం చేపడుతున్నారు.



మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎస్సై సిబ్బంది

పోలీస్ స్టేషన్‌ను హరితహారానికి ప్రతీకగా నిలుపుతాం..



హరితహారం అంటే సదాశివనగర్ పోలీసు స్టేషనే అని గుర్తుండేలా మొక్కలు పెంచి పచ్చదనాన్ని ఏర్పాటు చేస్తాం. ఇందు కోసం గత సంవత్సరంలో నాటిన మొక్కలు కాకుండా ఈ సంవత్సరం వంద మొక్కలు నాటాం. వీటితో పాటు సుందరమైన గార్డెన్, చుట్టూ పూల మొక్కలు పెంచి సదాశివనగర్ పోలీసు స్టేషన్‌కు కొత్త అందాలను సృష్టిస్తాం. గత సంవత్సరం నాటిన మొక్కలు మంచిగా ఎదగడంతో స్టేషన్‌కు వచ్చిన ప్రతీ ఒక్కరు వాటి నీడన సేదతీరుతున్నారు.

– నాగరాజు, ఎస్సై సదాశివనగర్

బాన్సువాడ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు

స్పెషల్ స్టోరీ



● గాడిన పెట్టేందుకు మంత్రి పోచారం దిద్దుబాటు చర్యలు
● బాన్సువాడ పట్టణ సుందరీకరణే లక్ష్యంగా ముందుకు
● గ్రామపంచాయతీపై ఆర్డీవోకు అదనపు బాధ్యతలు

బాన్సువాడ : కామారెడ్డి జిల్లాలోనే మేజర్ గ్రామపంచాయతీగా బాన్సువాడ పట్టణ గ్రామపంచాయతీ పేరు సాధించింది. గ్రామపంచాయతి సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, అధికారులు ప్రజాసమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలం కావడంతో, గ్రామపంచాయతీ నిధులు ఇష్టారీతన ఖర్చు చేయడంతో పట్టణం అంతా పారిశుధ్యం, మురికి నీరు ప్రవాహం, విద్యుత్ దీపాలు లేక అంధకారంలో కాలనీలు ఇలా ఒకటి కాదు రెండు కాదు అనేక సమస్యలతో బాన్సువాడ పట్టణం కొట్టుమిట్టాడుతుంది. పై సమస్యలను ఆంధ్రజ్యోతి గత కోన్ని రోజులుగా వార్తలను ప్రచురితం చేసిన సంగతి పాఠకులకు విధితమే. బాన్సువాడ గ్రామపంచాయతిపై వచ్చిన కథనాలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గ్రామ పంచాయతి పనితీరుపై సర్పంచ్ పాలకవర్గసభ్యులు, అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా గ్రామపంచాయతీకి సంభందించిన నిధులను కేవలం పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటుకే వినియోగించాలే తప్పా ఇతరాత్ర సమస్యల పరిష్కారానికి ఉపయోగించడం పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్డు సభ్యులు కొంతమంది తెలిపారు. అంతే కాకుండా గ్రామ పంచాయతి పనితీరు ప్రజలకు వ్యతిరేఖంగా ఉందని, ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమిస్తున్నాయని, చర్చలు కూడా చేసినట్లు తెలుస్తుంది. మంత్రి పోచారం పాలకవర్గ సభ్యులపై, అధికారుల పనితీరుపై మండిపడ్డట్లు తెలుస్తోంది. దీంతో గ్రామ పంచాయతి పూర్తి నిధులు అభివృద్ధి వైపే పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాల ఏర్పాటుపై నిధులు ఖర్చుచేసే విధంగా గ్రామపంచాయతిపై బాన్సువాడ ఆర్డీవోకు అదనపు బాధ్యతలు మంత్రి పోచారం అప్పజెప్పినట్లు పాలకవర్గ సభ్యులు తెలిపారు. దీంతో గ్రామ పంచాయతి ద్వారా ఎలాంటి నిదులు మంజూరు చేయాలన్నా, ఖర్చు చేయాలన్న వార్డు సభ్యుల తీర్మాణంతో పాటు సర్పంచ్, ఆర్డీవోల దృష్టికి తీసుకెళ్లిన తర్వాతనే పనులను ప్రారంభించాలని, అనంతరం నిధులను విడుదల చేయడం జరుగుతుంది. బాన్సువాడ పట్టణ సుందరీకరణపై మంత్రి పోచారం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు పాలకవర్గసభ్యులు పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలో ప్రజలు దుర్వాసనతో కానీ, మురికి నీరు ప్రవాహంతో కానీ, అంధాకారంలో కానీ ఎలాంటి సమస్యలు లేకుండా పరిశుభ్రమైన వార్డులుగా రూపుదిద్దుకునే విధంగా గ్రామపంచాయతి వార్డుసభ్యులు కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వార్డు సభ్యులకు సూచించారు. పట్టణంలో చెత్తాచెదారం పేరుకపోయి, దోమలు, ఈగలు వ్యాపించి ప్రజలు వర్షాకాలం దృష్ట్యా జ్వరాల భారీన పడకుండా బాన్సువాడ మండల శివారులో 2 ఎకరాలస్థలంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసి చెత్తాచెదారాన్ని అందులో వేసేందుకు పనులను సైతం ప్రారంభించారు. గ్రామ పంచాయతికి సంభందించిన 14వ ఆర్థిక సంఘం నిధులను పారిశుద్యం, త్రాగునీరు, విద్యుత్ దీపాల కోరకే ఉపయోగించాలే తప్పా ఇతరాత్ర పనులకు ఉపయోగించరాదని ఆధేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ పని తీరుపై ఎప్పటిక ప్పుడు ఆర్డీవో రాజేశ్వర్ నివేదికలను అందజేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా గ్రామపంచాయతికి సంభందించిన ఎలాంటి పనులైనా సరే ఆర్డీవో ఆదేశాలతోనే చేపట్టాలని వార్డు సభ్యులకు సూచించినట్లు సమాచారం. ఏది ఏమైనా బాన్సువాడ మేజర్ గ్రామపంచాయతీని సుందరీకరణ చేసి జిల్లాతోపాటు రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు మంత్రి పోచారం శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. ప్రజాసమస్యల పరిష్కారం దిశగా ప్రతి ఒక్కరు పాటు పడి తక్షణమే స్పందిస్తు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తే ఫలితం ఉంటుందని అప్పుడే ప్రజలు గెలిపించినందుకైన తమ లక్ష్యం నెరవేరుతుందని వార్డు సభ్యులకు మంత్రి పోచారం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR INORBIT MALL 10.05,12.55,4.10,7.25,10.40
PVR RK COMPLEX 10.00,1.05,7.20,11.00
PVR CENTRAL MALL 10.30,1.05,4.10,7.25,10.40
PVR FROUM MALL 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX GVK One Mall 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemas AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemas SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis KUKATPALLY - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
MIRAJ ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
ASIAN LAXMIKALA CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN CINEMAS అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA MOVIEPLEX KAPRA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown MIYAPUR ఎ/సి - మియాపూర్ 11.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN CINEMAS హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC Cinemas మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
బ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC Cinemas కృష్ణ కళామందిర్ - జనగాం | SVC Cinemas శ్రీతిరుమల ఎ/సి - ఖమ్మం Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మిశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మిశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మినరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - ఆశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC Cinemas మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
PRASADS 10.15,11.15,2.00,4.30,5.00,7.45,10.15
PVR Inorbit Mall ఇన్ఆర్బిట్ - మాదాపూర్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR RK Complex ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.00,4.00,7.25,11.00
PVR Central Mall సెంట్రల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00
PVR Froum Mall ఫోరం - కూకట్‌పల్లి 10.25,11.30,1.30,4.35,7.00,7.40,10.45
BIG Cinemas Ameerpet ఎ/సి -అమీర్‌పేట్ 10.30,1.20,7.10,10.10
BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ ఎ/సి -11.00,2.00,7.40
Cinépolis Kukatpally కూకట్‌పల్లి - 10.45,1.45,4.45,7.45,10.45
Cinépolis మల్కాజ్‌గిరి - 10.45,1.45,4.45,7.50,9.50,10.55
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

SVC Cinemas సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
Cinépolis Attapur అత్తాపూర్ - 11.00,1.20,4.40,7.20,10.45
TIVOLI Secunderabad సికింద్రాబాద్ - 11.00,1.50,4.40,7.30,10.30
Cine Planet కొంపల్లి - 10.40,1.35,4.20,7.40,10.35
దిల్‌సుఖ్‌నగర్ - 10.30,1.30,4.30,7.30,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.20,7.30,10.20
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,6.00,9.15
INOX బంజారాహిల్స్ - 10.00,1.50,4.25,7.40,10.00
INOX కాచిగూడ - 10.25,1.20,4.20,7.20,10.20
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.40,1.30,4.30,7.35,10.40
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SVC Cinemas ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN Radhika రాధికా - కాప్రా 10.40,1.40,4.30,7.35,10.30
ASIAN Shiva Ganga శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.15,2.30,6.15,9.15
Multiplex BVK L.B.Nagar ఎల్.బినగర్ - 11.00,1.45,4.30,7.15,10.15
ASIAN Shah Shahenshah షెహెన్ షా - చింతల్ - 11.30,2.15,9.15
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ 10.40,1.40,4.40,7.40,10.40
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.40,1.35,4.30,7.35,10.30
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

శుక్రవారం నుండి:

BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
శ్రీసాయిపూజా 70 ఎంఎం ఎ/సి - సూరారం
శివరంజని డీలక్స్ ఎ/సి - ఇస్నాపూర్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
కృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆలియాబాద్
SSV సినీపార్క్ 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు

SVC Cinemas ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC Cinemas దేవి 70 ఎ/సి - జనగాం
SVC Cinemas రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
పరమేశ్వర - బిచ్చుకుంద
సుదర్శన్ ఎ/సి - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా ఎ/సి - చిట్యాల
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

శుక్రవారం నుండి

వెంకటేశ్వర - ఆమన్‌గల్
బాలాజి - దమ్మాపేట
లక్ష్మి శ్రీనివాస - ఎన్కూర్
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
కమల ఎ/సి - భైంసా
శ్రీలక్ష్మి - డోర్నకల్
అచ్చిరెడ్డి - హాలియ
దుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
శ్రీనివాస - కడ్తాల్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING NOW OPEN*



INDRA CINEMAS **రామకృష్ణ** 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ

తారకరామా 70 ఎంఎం - కాచిగూడ

శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్

వెంకటాద్రి 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

PRASADS **ప్రసాద్స్** లార్జ్ స్క్రీన్ - ఎన్.టి.ఆర్ గార్డెన్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - మాదాపూర్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - పంజాగుట్ట	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX - బంజారాహిల్స్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INOX ఎ/సి - కాచిగూడ	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతిమ - కరీంనగర్
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinemax SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	INDRA స్వప్న మాల్ - బీదర్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా	
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి		

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్

షామా సినిమా 70 ఎంఎం ఎ/సి - జహనుమా

ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదుర్‌పుర

శ్రీసాయిరాజా 70 ఎంఎం ఎ/సి - ముషీరాబాద్

యాదగిరి 70 ఎంఎం ఎ/సి - సంతోష్‌నగర్

సెన్సేషన్ ఇన్‌సోమియా 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక


శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్

సెలక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం

జెమిని పిక్చర్ ప్యాలెస్ - వరంగల్	శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	లక్ష్మి 70 ఎ/సి - కొప్పల్	అమర్ ఎ/సి - గంగావతి
తిరుమల - నిజామాబాద్	సాయిరాజా - షాద్‌నగర్	దుర్గా కళామందిర్ - జగిత్యాల	మంజునాథ్ - సింధనూర్
మమత ఎ/సి - కరీంనగర్	శ్రీనివాస ఎ/సి - తాండూరు	ఎస్ఎన్‌టి - రాయచూర్	జయశ్రీ ఎ/సి - షాపూర్
ఆదిత్యా 70 ఎ/సి - ఖమ్మం	సినీమ్యాక్స్ - జహీరాబాద్	శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గ	వెంకటేశ్వర 70 ఎ/సి - బసవకళ్యాణి
దేవి కాంప్లెక్స్ - వరంగల్	పరమేశ్వరి- కొత్తగూడెం	మీరాజ్ సినిమాస్ - గుల్బర్గ	మరియు మీ అభిమాన థియేటర్లలో
నటరాజ్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట	ముక్తా ఎ2 - గుల్బర్గ	
శ్రీగణేష్ ఎ/సి - ఆదిలాబాద్	శ్రీనివాస ఎ/సి - కోదాడ	అమర్ 70 ఎ/సి - బాల్కి	

INDRA FILMS RELEASE

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



సప్న 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్

అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్


CINEPRIDE **లక్ష్మీకళా** ఎ/సి - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinemax ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతిమ - కరీంనగర్
Cinemax ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

రామకృష్ణ 70 - వరంగల్	**కిన్నెరసాని** 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం
రంగా 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	మరియు మీ అభిమాన థియేటర్లలో

Releases - 9296509333 / 9989522999



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

CINEPRIDE **లక్ష్మీకళా** - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30

రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

వెంకటరామా - వరంగల్	రాజా డీలక్స్ - కరీంనగర్	నటరాజ్ - హుస్నాబాద్	నవరంగ్ - గద్వాల్
శ్రీదేవి - నిజామాబాద్	తిరుమల ఎ/సి - నిర్మల్	పరమేశ్వర - కొత్తగూడెం	రామకృష్ణ - వరంగల్
నటరాజ్ - ఆదిలాబాద్	రంగ ఎ/సి - వనపర్తి	సితారా - సంగారెడ్డి	రాఘవ - మిర్యాలగూడ
కిన్నెరసాని - ఖమ్మం	సాయిబాలాజీ - సత్తుపల్లి	వాసవి ఎ/సి - మధిర	

VENKAT MOVIES - 9620769301, 9553922940, 9490992244

సినిమా వార్తల కొరకు
www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళా** - మూసాపేట్ 11.30AM

MULTIPLEX BVK L.B.NAGAR **విజయలక్ష్మి** మల్టీప్లెక్స్ - ఎల్.బి.నగర్

MIRAJ CINEMAS **మీరజ్ శాలిని శివాని** - దిల్‌సుఖ్‌నగర్

అంజలి 70 - సికింద్రాబాద్ 11.15AM

PRASADS | PVR | PVR | PVR | PVR | INOX | INOX | Cinemax AMEERPET | Cinemax SHAMEERPET | Cinépolis | Cinépolis | Cinépolis | TIVOLI | Cine Planet | T | ASIAN | ASIAN | ASIAN | ASIAN RADHIKA | ASIAN SHIVA GANGA | Cinetown | ASIAN SHAH SHAHENSHAH | ASIAN | GEETHA ASIAN | SVC

మహేశ్వరి ఎ/సి - మహబూబ్‌నగర్	**తిరుమల** 70 ఎంఎం ఎ/సి - ఉట్నూర్
రంగ 70 ఎంఎం ఎ/సి - వనపర్తి	??? - వరంగల్
బాబా 70 ఎంఎం ఎ/సి - నారాయణపేట	మరియు మీ అభిమాన థియేటర్లలో

CHINMYANANADA FILMS thro PRK RELEASE - 9154578901

1940లో ఒక గ్రామం (జాతీయ అవార్డు చిత్రం), హై స్కూల్, కమలతో నా ప్రయాణం, లజ్జ లాంటి విభిన్న తరహా చిత్రాల దర్శకులు నరసింహా నంది దర్శకత్వం వహించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల




LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళా** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

Cine Planet **సినీప్లానెట్** మల్టీప్లెక్స్ - కొంపల్లి

రామకృష్ణ - వరంగల్	ఉషాప్రసాద్ - నిజామాబాద్	అలంకార్ - సూర్యాపేట
కిన్నెరసాని - ఖమ్మం	మహేశ్వరి - మహబూబ్‌నగర్	కృష్ణప్రియ - కోదాడ

మరియు మీ అభిమాన థియేటర్లలో | **N CINEMAS 9121466509**



వెంకటాద్రి 70 ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

బీర్కూర్‌లో భారీ వర్షం

బీర్కూర్: వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా సరైనా వర్షాలు కురవకపోవడంతో రైతులు బేజారవుతున్నారు. పలు గ్రామాల్లో వర్షాల కోసం గ్రామ దేవతలకు, వరుణదేవుడికి ప్రత్యేక పూజాదికార్యక్రమాలను ప్రజలు నిర్వహిస్తున్నారు. ఈ సారి పంటలు పండుతాయో లేదోనని రైతులు భయందోళనలకు గురవుతున్న తరుణంలో మంగళవారం సాయంత్రం బీర్కూర్ మండలంలో భారీ వర్షం కురిసింది. మరో వైపు నసురుల్లాబాద్ మండలంలో చిన్నపాటి వర్షం పడిింది. ఈ వర్షం ప్రస్తుతం బోర్ల కింద, చెరువుల కింద వేసుకున్న పంటలకు ఆధారమైంది.

నందనవనంగా ప్రభుత్వ పాఠశాల

* మొక్కల పెంపకానికి ప్రత్యేక బృందాలుగా విద్యార్థులు * ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న బాన్సువాడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల

ఆదర్శం!!



పాఠశాలలో ఏపుగా పెరిగిన చెట్లు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలోకి అడుగు పెట్టిపెట్టగానే ఎడమ, కుడి వైపుల గల పచ్చని చెట్లు మనకు స్వాగతం పలుకుతున్నట్లు కనిపిస్తాయి. ప్రవేశద్వారం, తరగతి గదుల ఎదుట ఎక్కడ చూసినా పచ్చని చెట్లే దర్శనమిస్తాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం ఈ పాఠశాలలో విజయవంతం చేస్తున్నారు. పాఠశాలలో మొత్తం 560 మంది విద్యార్థులు 23 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. బోధనతో పాటు విద్యార్థులకు సామాజిక బాధ్యతలను సహితం నేర్పిస్తారు. అందులో భాగంగానే హరితవనాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు సాగుతున్నారు. ప్రధానోపాధ్యాయుడు రమేష్‌రావు ఉపాధ్యాయులు, విద్యార్థులందరితో కలిసి మొక్కలు నాటించారు. గత యేడాది హరితహారం కార్యక్రమంలో భాగంగా 245 మొక్కలు నాటగా అందులో 195 మొక్కలు పెరిగి పెద్దవయ్యాయి. ఈ యేడాది ఇప్పటి వరకు 130 మొక్కలను నాటారు. ఈ మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి విద్యార్థులతో ఐదుగురు సభ్యులతో ఒక గ్రూపును ఏర్పాటు చేశారు. 5 గ్రూపులు చెట్ల సంరక్షించే బాధ్యతలను తీసుకున్నాయి. వీరికి సామన్యశాస్త్ర ఉపాధ్యాయుడు బాల్‌రాజ్ బాధ్యుడిగా ఉంటు చెట్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రతీ రోజు విద్యార్థులు తమతమ గ్రూపు సభ్యులతో కలిసి చెట్లకు నీరు పోయడం , చుట్టు ఉన్న పిచ్చి మొక్కలు తొలగించడం వంటివి చేస్తుంటారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శ్రమించి నేడు పాఠశాలను ఓ నందనవనంలా మార్చి ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచారు.

విద్యార్థుల కృషి భేష్..

- రాజ్‌కుమార్, ఉపాధ్యాయుడు

మా పాఠశాలలో మొక్కల పెంపకానికి, సంరక్షణకు విద్యార్థులు చేస్తున్న కృషి భేష్‌గా అనిపిస్తుంది. విద్యార్థులందరూ తాము నాటిన మొక్కలు ఏపుగా పెరిగేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

ప్రతీ రోజు చెట్లకు నీరందిస్తాం..



- అజర్, విద్యార్థి

ఉపాధ్యాయులు చెప్పిన విధంగా మా హరితహారం టీం సభ్యులతో కలిసి ప్రతి రోజు చెట్లకు నీరందిస్తాం. చెట్లు నిటారుగా పెరగడానికి కర్రను ఏర్పాటు చేశాం.

ఇంటర్వ్యూ

మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం



కె. రమేష్‌రావు
ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో మొత్తం ఎంతమంది విద్యార్థులు ఉన్నారు? ఈ ఏడాది విద్యార్థుల సంఖ్య పెరిగిందా ?

ప్రధానోపాధ్యాయుడు: పాఠశాలలో మొత్తం 560 మంది విద్యార్థులున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో 100కు పైగా విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఇంగ్లీష్ మీడియంలో అధికంగా అడ్మిషన్లు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో మొత్తం ఎంతమంది ఉపాధ్యాయులున్నారు? ఎన్ని ఖాళీలున్నాయి ?

ప్రధానోపాధ్యాయుడు: పాఠశాలలో మొత్తం 23మంది ఉపాధ్యాయులు ఉన్నారు. అందులో 20 మంది రెగ్యూలర్, ముగ్గురు విద్యావలంటీర్లు ఉన్నారు. ఇంకా మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారా?

ప్రధానోపాధ్యాయుడు: విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశానుసారం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నాం. వారానికి మూడు గుడ్లతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు మీరిచ్చే సూచనలు, సలహాలు ఏమిటి ?

ప్రధానోపాధ్యాయుడు: విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి. క్రమశిక్షణ పాటించాలి. టీచర్లు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని బాగా చదువుకోవాలి.

లెన్స్ స్టోరీ

అధ్వానంగా మూత్రశాలలు



పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూత్రశాలలు అధ్వానంగా మారాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలో మూత్రశాలలు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

- బాన్సువాడ టౌన్

'సింగూరు జలాలపై కాంగ్రెస్ నేతలు డ్రామాలాడడం సిగ్గుచేటు'

బీర్కూర్: సింగూరు జలాలపై కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆడటం సిగ్గు చేటని ఏఎంసీ చైర్మెన్ పెర్క శ్రీనివాస్ కాంగ్రెస్ నేతలను ఘాటుగా విమర్శించారు. మంగళవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో టీఆర్ఎస్ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ సింగూరు జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు రాస్తారోకోలు, ధర్నాలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. సింగూరులో 18 టీఎంసీల నీరు ఉందని, 8 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం వల్ల వారికి అవగాహన లేదనే విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కంది మల్లేష్, మైలారం గ్రామ సర్పంచ్ సాయిరాం యాదవ్, టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' నిర్మాణాలను పరిశీలించిన ఇబ్రాహింపేట్ గ్రామస్థులు

బాన్సువాడ: బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జీప్లస్-1 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం బాన్సువాడ మండలం ఇబ్రాహింపేట్ గ్రామస్థులు పరిశీలించారు. టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. డబుల్ ఇళ్ల పనులు పూర్తి కావడంతో వాటిని పరిశీలించి, వాటి మాదిరిగానే ఇబ్రాహింపేట్‌లో నిర్మించాలని కాంట్రాక్టరుకు గ్రామస్థులు సూచించారు. తరలి వెళ్లిన వారిలో ఏఎంసీ వైస్‌చైర్మెన్ నారాయణరెడ్డి, సొసైటి డైరెక్టర్ సాయిలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా

బాన్సువాడ టౌన్: ప్రభుత్వం ఓ వైపు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటే కొంతమంది కోర్టులో పిల్ వేయడం సమంజసం కాదని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు అన్నారు. మంగళవారం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య ఆలయంలో భక్తుల పూజలు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని అయ్యప్ప ఆలయంలోని అయ్యప్పస్వామి ఆలయంలో గల సుబ్రహ్మణ్య స్వామికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో స్వామి వారికి అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆవుపాలతో క్షీరాభిషేకం నిర్వహించారు.

చలో హైదరాబాద్‌కు తరలిన నేతలు

బాన్సువాడ టౌన్: హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి బాన్సువాడ పట్టణం నుంచి సీపీఐ, ఏఐటీయూసీ నేతలు, కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్‌రాములు మాట్లాడుతూ ఈ సదస్సుకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసిన్నట్లు ఆయన తెలిపారు. తరలివెళ్లిన వారిలో సీపీఐ నాయకులు, హమాలీలు భూమయ్య, సాయిలు, శంకర్, హన్మండ్లు, పాషోద్దీన్, కె. సాయిలు, తదితరులు ఉన్నారు.

'కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'

బీర్కూర్ : కేంద్రప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండలధ్యక్షుడు వడ్ల సతీష్ అన్నారు. మంగళవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఎల్‌పీజీ ఉజ్వల్ యోజన పథకం ప్రవేశపెట్టిందని దీని ద్వారా గ్యాస్ సిలిండర్లు లేని పేద ప్రజలందరికీ కేంద్రప్రభుత్వం ఉచితంగా గ్యాస్ సిలిండర్లను అందజేస్తుందని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, బీజేపీ నాయకులు కూనింటి రాము, పెర్క రాము, మేకల రాజు, హరిప్రసాద్, రాజు, సాయిలు, మైశయ్య, కృష్ణకుమార్, మహేందర్‌లు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లను బీసీ(ఏ) గ్రూపులోకి మార్చాలి'

జుక్కల్: రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ(డీ) గ్రూపు నుంచి బీసీ(ఏ) గ్రూపులో మార్చాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని హంగర్గా గ్రామంలో ముదిరాజ్ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ ఎదుగుదల కోసం ముదిరాజ్‌లందరూ కలసికట్టుగా పని చేయాలన్నారు. రాష్ట్రంలో ముదిరాజ్ కులస్థుల ఓట్లు సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు రవి, హన్మాండ్లు, సాయిలు, దత్తు, గంగాధర్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి



నాందేవ్, ఏఈవో, లింబూర్

ఆంధ్రజ్యోతి: రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి ?

ఏఈవో: రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: అధిక దిగుబడి కోసం ఎటువంటి ఎరువులు వాడాలి?

ఏఈవో: రసాయనిక ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు వివరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో సోయా పంట ఎన్ని ఎకరాలలో వేశారు?

ఏఈవో: సుమారు 25వేల ఎకరాల వరకు వేసి ఉంటారని అనుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే పూర్తి చేశారా?

ఏఈవో: రైతు సమగ్ర సర్వే పూర్తయింది. ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాము.

ఆంధ్రజ్యోతి: పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారా ?

ఏఈవో: రైతు సమావేశాల్లో, గ్రామ సభల్లో పంట మార్పిడిపై అవగాహన కల్పిస్తున్నాం. దీంతో దిగుబడి పెరుగుతుంది.

లెన్స్ స్టోరీ

అసంపూర్తిగా హొండే కేలూర్ జీపీ భవనం



మండలంలోని హొండే కేలూర్‌లో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో గ్రామ పంచాయతీ భవనం అసంపూర్తిగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీపీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. - మద్నూర్

యూనిఫాం అందజేయరూ..

⋄ మేనూర్ మోడల్ పాఠశాల విద్యార్థులకు రెండేళ్లయినా అందని వైనం ⋄సొంతంగా కుట్టించుకుంటున్న వైనం

మద్నూర్: ప్రభుత్వ మోడల్ పాఠశాల విద్యార్థులకు రెండేండ్ల నుంచి ప్రభుత్వం యూనిఫాం అందజేయడంలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండలంలోని మేనూర్ మోడల్ పాఠశాలలో ప్రభుత్వం యూనిఫాం ఇవ్వకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులే యూనిఫాం కుట్టించారు. మోడల్ పాఠశాలలో చదువుకుంటున్న 6, 7, 8వ తరగతుల విద్యార్థులకు ప్రభుత్వమే స్కూల్ యూనిఫాం అందజేయాల్సి ఉన్నప్పటికీ రెండేళ్ల నుంచి ఇవ్వడం లేదు. గత యేడాది 133 మంది విద్యార్థుల కోసం ప్రభుత్వం రెండు జతల చొప్పున ఎంఈవో కార్యాలయానికి పంపిచినట్లు సంబంధిత అధికారులు చెబుతుండగా, ఎంఈవో మాత్రం తమకు బట్ట వచ్చిందని, యూనిఫాం కుట్టించడానికి ప్రభుత్వం నియమించిన టైలర్‌కు ఇచ్చామని చెబుతున్నారు. కానీ టైలరు మాత్రం తమకు బట్ట ఇవ్వలేదని అంటున్నారు. దీంతో 133 మంది విద్యార్థులకు సంబంధించిన బట్ట ఎక్కడికి పోయినట్టు, ప్రభుత్వం విద్యార్థుల కోసం పంపిణీ చేసిన బట్ట నాకు తెలియదంటే నాకు తెలియదని అధికారులు, ఎమ్మార్సీ సిబ్బంది చేతులు దులుపుకుంటున్నారు. బాధ్యత లేకుండా విధులు నిర్వహిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోరా అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



సొంతంగా కుట్టించుకున్న యూనిఫాంలో విద్యార్థులు

యూనిఫాం ఇవ్వలేదు..

- శ్రీకాంత్, విద్యార్థి



పాఠశాల యూనిఫాం ఇవ్వకపోవడంతో మాములు డ్రస్ వేసుకున్నా. గత ఏడాది రెండు జతలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఈ సారి ఇంత వరకు రాలేదు.

మా తల్లిదండ్రులే కుట్టించారు..

- గంగోత్రి, విద్యార్థి



పాఠశాలలో యూనిఫాం ఇవ్వకపోవడంతో మా తల్లిదండ్రులే కుట్టించారు. గత ఏడాది యూనిఫాంను ఇంత వరకు ఇవ్వలేదు.

'ఉపాధి' కూలీలు బ్యాంకు ఖాతాలను తీయాలి

- జడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

పిట్లం: మండలంలోని ఉపాధి హామీ కూలీలు తప్పని సరిగా బ్యాంకు ఖాతాలు తీసుకోవాలని జడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఐకేపీ సిబ్బందితో ఉపాధిహామీపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రభుత్వం గ్రామస్థాయి కూలీలకు పనులు కల్పిస్తుందని ఆయన అన్నారు. ఉపాధి కూలీలు చేసిన పనులకు బిల్లులు నేరుగా వారి ఖాతాల్లో జమా చేయడానికి ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తప్పని సరిగా కూలీలు ఆయా బ్యాంకులలో ఖాతాలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నర్సాగౌడ్, ఎంపీటీసీ మొగులాగౌడ్, ఎంపీడీవో పర్బన్న, ఏపీవోమంజుల, తిమ్మానగర్ గ్రామ పెద్దలు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సతీష్

రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన

మద్నూర్: ప్రాణాంతకమైన తట్టు, పొంగు నుంచి పిల్లల్ని రక్షించే రుబెల్లా వ్యాక్సిన్‌ను పిల్లలకు వేయించాలని ప్రిన్సిపాల్ సతీష్ సూచించారు. మండలంలోని మేనూర్ మోడల్ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులకు రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయస్థాయి మీజిల్, రుబెల్లా కార్యక్రమంలో భాగంగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు వారికి ఒకేసారి ఈ టీకా వేయించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం 15వ తేదీన ప్రారంభించబడుతుందని, 17 నుంచి పాఠశాలల్లో , అంగన్‌వాడీ కేంద్రాలలో, వైద్యశాలల్లో టీకాలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ముందుకు వచ్చి పిల్లలకు టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం విఫలం

- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బాల్‌రాజ్



బిచ్కుందలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బిచ్కుంద: విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బాల్‌రాజ్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ ప్రైవేటు కళాశాలల విద్యార్థులచే ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థులను మోసగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు విష్ణు, వెంకట్, మనోజ్, పెరోజ్, సంగీత, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఫీజులను నియంత్రించాలి'

పిట్లం: ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని ఏబీవీపీ మండలాధ్యక్షుడు భాస్కర్‌యాదవ్ అన్నారు. మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి పిట్లం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రధాన వీధుల గుండా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లోని ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని 30 వ యాక్టును తొలగించాలని , విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల యజమానులు ఇష్టానుసారంగా అధిక ఫీజులతో పాటు, పాఠశాల యజమానులే నోటు బుక్స్‌లను అమ్మడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించిన సర్పంచ్

జుక్కల్: మండలంలోని కెంరాజ్ కల్లాలి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ సుంకరి వెంకటి అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రికార్డులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా తదితరులు ఉన్నారు.

'లయన్స్' ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు

పిట్లం: మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మంగళవారం కంటి వైద్య నిపుణులు మల్లేషం 20 మంది కంటి లోపం ఉన్న వారికి వైద్య పరీక్షలు చేసి వారిలో 12 మందిని కంటి ఆపరేషన్ కోసం బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు సంతోష్, సభ్యులు శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ నోటీసులతో షెడ్లు తొలగించుకుంటున్న వ్యాపారులు

మద్నూర్: మండల కేంద్రంలోని సోనాలా చౌరస్తా నుంచి రథ్ గల్లీలోని లక్ష్మీనారాయణ మందిరం వరకు ఇరువైపులా ఉన్న వ్యాపార సంస్థలను తొలగించాలని నోటీసులు జారీ చేయడంతో వ్యాపారులు తమ షెడ్లను స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. రోడ్డు వెడల్పు దృష్ట్యా మండల కేంద్రంలోని సోనాలా చౌరస్తా నుంచి రత్‌గల్లీలో ఇరువైపులా రోడ్డుపై ఉన్న షెడ్లు తొలగించుకోవాలని లేదంటే తామే తొలగిస్తామని జీపీ అధికారులు నోటీసులు జారీ చేయడంతో వ్యాపారస్తులు ముందుకు వచ్చి తమ షెడ్లు పాడు కాకుండా తొలగించుకుంటున్నారు.

బీర్కూర్ , నసురుల్లాబాద్ మండలాల ఇన్‌చార్జి ఎంఈవోగా నాగేశ్వర్‌రావు

బాన్సువాడ: బాన్సువాడ మండల విద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వర్‌రావుకు అదనంగా బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల ఇన్‌చార్జి విద్యాధికారిగా బాధ్యతలు అప్పగిస్తు జిల్లా విద్యాధికారి మదన్‌మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం విద్యాధికారి నాగేశ్వర్‌రావు బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల అదనపు బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..

1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష

మోడల్ - 1

1. **చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక**
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. **విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్**
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. **పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----**
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. **ధర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------**
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం ధర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. **రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------**
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. **పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------**
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. **రైతు : నాగలి :: సైనికుడు: ---------**
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. **పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---**
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. **బలం: వాట్ :: విద్యుత్ : --------**
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. **ముఖేష్: హాకీ :: చెస్ : -------**
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. **కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్తాన్**
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్

12. **హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----**
ఎ) చెన్నై బి) పనాజీ సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. **భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------**
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. **న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------**
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. **చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------**
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. **ఇండియా : రూపాయి :: జపాన్ : -------**
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

17. **గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------**
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. **ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------**
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. **స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------**
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. **మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------**
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. **పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------**
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. **కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------**
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. **హాంకాంగ్: చైనా:: వాటికన్: --------**
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. **ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------**
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. **వినడం: చెముడు:: మాట్లాడడం: --------**
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. **భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------**
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. **హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------**
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. **తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----**
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. **సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------**
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. **రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----**
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. **ఓనం: కేరళ:: బిహు: ------**
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సాం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సాం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. **ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------**
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం
సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. **శిల్పం: రూపం:: పాట ------**
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్‌ఏటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్‌ఏటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మదురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

'ద లైఫ్ డివైన్' గ్రంథ రచయిత ఎవరు?


హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం
2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్
3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం
4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ
6. 'న్యూ ఇండియా' పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్
7. 'ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ
8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్
9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899
10. బెనారస్‌లో 'కేంద్రీయ హిందూ కళాశాల'ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
11. 'భగవద్గీత'ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్
12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్
13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్
14. 'ద లైఫ్ డివైన్' అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్
15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్
16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ
17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా
18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

19. 'న్యూ ఇండియా' డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916
20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్
21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914
22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి
23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. 'బాయ్ స్కౌట్ అసోసియేషన్' అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్
25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా
26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో 'థియోసాఫికల్ కళాశాల'ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య
27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి
28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్
29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్
30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ
31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్
32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్ట్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా
33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి
34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్
35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి
36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ
37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా
38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా
39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్
40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918
41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ
42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు
43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42
44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్
45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917
46. 'వందేమాతరం' అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్
47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్
48. 'సావిత్రి' అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్
49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

		15) డి	24) బి	33) డి	42) సి
		16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
1) బి	8) ఎ	17) బి	26) సి	35) డి	44) బి
2) ఎ	9) బి	18) సి	27) డి	36) డి	45) సి
3) సి	10) సి	19) డి	28) ఎ	37) సి	46) బి
4) బి	11) డి	20) బి	29) బి	38) బి	47) సి
5) ఎ	12) బి	21) సి	30) డి	39) ఎ	48) డి
6) డి	13) ఎ	22) ఎ	31) సి	40) బి	49) బి
7) సి	14) ఎ	23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

చీరల పంపిణీ విజయవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ, టెక్స్‌టైల్స్ కమిషనర్ శైలజ



వీసీలో మాట్లాడుతున్న శైలజ

కామారెడ్డి : దసరా పండగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెకరేటరి, టెక్స్‌టైల్స్ కమిషనర్ శైలజ వీడియోకాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం వీడియోకాన్ఫరెన్సులో మాట్లాడారు. దసరా పండగ సందర్భంగా మొదటి రోజు పండగ ప్రారంభం నుంచి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మొత్తం తొమ్మిది రోజుల్లో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం గైడ్ లైన్స్ ప్రకారం నిర్ణీత పద్ధతిలో నిర్వహించాలన్నారు. ఆహార భద్రత కార్డు దారులకు చీరల పంపిణీ ద్వారా లబ్ధి చేకూర్చాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండి ఆహార భద్రత కార్డు కలిగిన వారు అర్హులవుతారని అన్నారు. స్టాక్ను భద్ర పరిచేందుకు సరైన గోడౌన్ వసతి సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. నిల్వ చేసే గోడౌన్‌లలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేకుండా వైరింగ్ చెక్ చేసుకోవాలన్నారు. పంపిణీలో భాగంగా ఒకే డిజైన్ చీరలు ఒకే దగ్గర పంపిణీ చేయకుండా ఒకే యూనిఫారమ్‌లాగా కాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఒక ప్రాంతంలో వివిధ రకాల డిజైన్ చీరలు పంపిణీ జరిగేటట్లు చూడాలన్నారు. రాష్ట్ర ఫైనాన్స్ పరిశ్రమల శాఖ ప్రిన్సిపాల్ సెకరేటరి జయేష్ రంజన్ మాట్లాడుతూ ఆహారభద్రత కార్డు కలిగిన వారందరికి బతుకమ్మ చీరల పంపిణీ నిర్వహించాలన్నారు. కార్డు లేని వారు ఎవరైన ఉన్నట్లయితే మిగిలిన చీరల పంపిణీ ఒక పద్ధతి ప్రకారం నిర్వహించాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, రిజిస్ట్రార్లలో పేర్లను ట్యాలి చేసుకోవాలని అన్నారు. గ్రామ స్థాయిలో వీఆర్వోలు, పంచాయతీ సెకరేటరీలు, రేషన్ డీలర్లతో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించాలన్నారు. పట్టణాల్లో మెప్మా సంఘాల సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో మహిళ సంఘాలు క్రియాశీలకంగా పని చేసేటట్లు చూసుకోవాలని అన్నారు. తొమ్మిది రోజుల కార్యక్రమంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేసుకోవాలని అన్నారు. అనంతరం ఆయన చేనేత గురించి మాట్లాడుతూ ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నిర్వహిస్తున్నామని, జిల్లాలో వివిధ కార్యక్రమాలను, ర్యాలీలను చేపట్టాలని కోరారు. కాకతీయంగా సోమవారం నాడు వచ్చిన చేనేత దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివిధ సందర్భంలలో బహుమతుల రూపంలో హ్యాండ్‌లూమ్స్, స్కార్ఫ్‌లు, గిఫ్ట్‌లు వినియోగించడం ద్వారా చేనేత పరిశ్రమకు ఇతోధికంగా సహాయం చేసినవారమవుతామని అన్నారు. ఆ రోజు హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు, ర్యాలీలు, నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. ప్రైవేటు సెక్టర్లలో చేనేతను వినియోగించేట్లు చూడాలని అన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాల స్థాయి నుంచి మొత్తం 35 మందికి గౌరవం కల్పిస్తున్నట్లు తెలిపారు. వీడియోకాన్ఫరెన్సు అనంతరం జిల్లా కలెక్టర్ సత్యనారాయణ జిల్లా అధికారులతో మాట్లాడారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లో రేషన్ షాపులను పరిశీలించి ఆహార భద్రత కార్డుదారుల ఎంపిక ప్రక్రియ సరిచూసుకోవాలన్నారు. అవసరమైన చోట వీఆర్వో, పంచాయతీ సెకరేటరీల అలాట్‌మెంట్ చూసుకోవాలని కోరారు. చీరల పంపిణీలో అవకతవకలు లేకుండా, ఎలాంటి ఫీడ్‌బ్యాక్ లేకుండా జాగ్రత్త వహించాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సత్తయ్య, కామారెడ్డి ఆర్డీవో శ్రీను, డీఎస్‌వో రమేష్, ఇండస్ట్రీస్ డీఎం శ్రీనివాస్, డీఆర్‌డీఏ ఏపీవో సాయన్న, మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి గంగుబాయి, డీఎంఓ మెప్మా శ్రీధర్‌రెడ్డి, డీఆర్‌డీఏ డీపీఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

జిల్లాలోని కౌలాస్ గిరిజన ప్రభుత్వ వసతి గృహంకు చెందిన నలుగురు విద్యార్థులు హైదరాబాద్‌లోని సైక్లింగ్ అకాడమి, ఉస్మానియయూనివర్సిటీ క్యాంపస్‌కు ఎంపికైన విద్యార్థులు మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సత్యనారాయణను కలిశారు. 2017-18 విద్య సంవత్సరంకుగాను క్రీడ విద్య (మల్లవిద్య) వ్రే స్లింగ్ విద్యాను అభ్యసించుటకు పోవారం తండాకు చెందిన ఎన్ దినేష్, కెమరాజ్‌కల్లాలికి చెందిన శ్యాంరావు, గుల్లతండాకు చెందిన సునీల్, అరవింద్‌లు ఎంపికైనట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి గంగాధర్ తెలిపారు. కౌలాస్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ హైస్కూల్ పీఈటీ దానయ్య ఇచ్చిన శిక్షణతో వారు సీట్లు సాధించినట్లు తెలిపారు. జుక్కల్ జడ్పీటీసీ మాదవరావుసిందియా, ఎమ్మెల్యే హన్మంత్ షిండేలు అభినందనలు తెలిపారు. కలెక్టర్ విద్యార్థులను అభినందించారు.

ఆదర్శం



పెద్ద కోడప్‌గల్ పోలీస్‌స్టేషన్‌లో పెరిగిన చెట్లు

పోలీస్‌స్టేషన్ ఆవరణ.. పచ్చదనానికి చిరునామా

బిచ్కుంద : పెద్ద కోడప్గల్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆకర్షణీయంగా ఉన్న పచ్చని వాతావరణం అందరినీ ఆకట్టుకుంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని పచ్చదనంగా మార్చేందుకు ప్రవేశపెట్టిన హరితహారంలో భాగంగా పెద్ద కొడప్గల్ పోలీసులు స్టేషన్ ఆవరణలో నాటిన మొక్కలకు పోలీసు సిబ్బంది పూర్తి సంరక్షణ చేపడుతున్నారు. ప్రతీ రోజు మొక్కలకు నీళ్ల పట్టడం, చుట్టూ చెత్తాచెదారాన్ని తొలగించడం, మొక్కల చుట్టూ ఇటుకలు పేర్చి జాగ్రత్తగా పెంపకం చేపట్టడంతో పోలీస్‌స్టేషన్ పచ్చదనంతో నిండి కళకళలాడుతుంది. వీరిని ఆదర్శంగా తీసుకొని హరితహారం మొక్కల సంరక్షణ చేపడితే ప్రభుత్వ ఆశయం నెరవేరినట్లవుతుంది.

సారు తిడుతున్నాడని క్లాస్‌కు డుమ్మా!

● చెరువువద్ద విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం ● స్కూల్‌లో తల్లిదండ్రుల ఆందోళన ● విచారణ చేపట్టిన ఎంఈవో, ఎస్ఐలు


ఉపాధ్యాయుడితో వాగ్వాదం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

కామారెడ్డిటౌన్ : ఉపాధ్యాయుడు కొడతాడని భయంతో నలుగురు విద్యార్థులు స్కూల్ సమయంలో ఇంటికి వెళ్లలేక కామారెడ్డి పెద్ద చెరువు వద్దకు వెళ్లిన సంఘటన కలకలంరేపింది. ఈ విషయమై విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్‌లో ఆందోళన చేసిన సంఘటన మంగళవారం కామారెడ్డి ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రైల్వే బ్రిడ్జి పక్కన గల బాయ్స్ హైస్కూల్‌లో ఉర్దూ మీడియంలో పదో చదువుతున్న సయ్యద్ దావుద్, అబ్దుల్ కలీమ్, సాహిల్, ఎండి.అమాన్‌లు గత 4 రోజుల క్రితం ఇంగ్లీష్ ప్రాజెక్ట్ వర్క్ చేయకపోవడంతో ఇంగ్లీష్ టీచర్ శ్రీనివాస్‌గౌడ్ వారిని క్లాస్ రూంలో నిలుచోబెట్టి పనిష్‌మెంట్ ఇచ్చాడు. చేతి రాత బాగ లేదని, బుక్స్ బాగాలేవని మంచి బుక్స్‌లో రాయాలని ఆగ్రహం వ్యక్తం చేశాడు. అలాగే సాహిల్, అమాన్‌ల జుట్టు పెద్దగా ఉండటంతో తరుచూ క్లాస్ రూంలో వెంట్రులను సర్దుకుంటుండంతో టీచర్ ఓ సినీ హీరోతో పోల్చి తిట్టాడని విద్యార్థులు వాపోయారు. తరుచు తమను ఏదో ఒక విధంగా తిడుతున్నాడని విద్యార్థులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఉండటంతో సదరు ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్ తమను కొడతాడని, తిడతాడనే భయంతో ఇంటికి వెళ్తే తల్లిదండ్రులు కోపడతారని కామారెడ్డి పెద్ద చెరువు వద్దకు వెళ్లామని తెలిపారు. అక్కడ చెరువు వద్ద కాలు జారుతూ పడపోయేవాళ్లమని తోటి విద్యార్థులు తమను చేతితో లాగి కాపాడారని వారు తెలిపారు. ఈ విషయం మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలవడంతో ఉపాధ్యాయుడు తమ పిల్లలను కొడుతున్నారని అందుకే వారు చెరువు వద్దకు వెళ్లారని స్కూల్‌లో ఆందోళన చేశారు. హెచ్ఎం దత్త్రి, ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌గౌడ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ విషయం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ రాజాగౌడ్ విచారణ జరిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎంఈవో ఎల్లయ్య సైతం విచారణ జరిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు స్టేట్‌మెంట్ తీసుకున్నామని డీఈ వోకు సమర్పిస్తామని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో తెలిపారు. తమ పిల్లలను అనవసరంగా భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని సదరు టీచర్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

అస్వస్థకు గురైన నెమలికి చికిత్స

జుక్కల్ : జుక్కల్ శివారులోని పెట్రోల్ బంక్ పక్కన గల పంట చేనులో చల్లిన పురుగుమందు తిన్న ఓ నెమలి అస్వస్థతకు గురై పడిపోయింది. ఇది గమనించిన రైతులు పోలీసు టోల్‌ఫ్రీ నెంబరు100కు ఫోను చేయడంతో పోలీసు సిబ్బంది వచ్చి నెమలిని పశువైద్యశాలకు తరలించారు. పశువైద్యాధికారి రమాదేవి నెమలికి చికిత్స చేశారు. అనంతరం నెమలిని ఫారెస్టు అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ఫారెస్టు బీట్ అధికారి హుసేని, సిబ్బంది నర్సింలు, ఖాజామియా పాల్గొన్నారు.

మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో పార్క్ ఏర్పాటు

నాగిరెడ్డిపేట : మండలంలోని మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో హరితహారంలో భాగంగా ఒక ఎకరం స్థలంలో వివిధ రకాల చెట్లను నాటి పార్కును ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఇటీవలే కలెక్టర్ మాల్తుమ్మెద విత్తన క్షేత్రంలో హరితహారంలో పాల్గొన్న సందర్భంగా విత్తన క్షేత్రంలో ఒక ఎకరం భూమిలో చెట్లని నాటాలని సూచించారు. భూమి చదును కోసం ఇతరత్ర ఖర్చుల కోసం డబ్బులను మంజూరు చేస్తానని కలెక్టర్ అధికారులకు వివరించారు. దీంతో విత్తనక్షేత్రం అధికారులతో పాటు రెవెన్యూ, ఎంపీడీవో తదితర అధికారులు విత్తన క్షేత్రంలో ప్రత్యేక పార్కు ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరిపారు. ఈ ఎకరం స్థలంలో పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతి ఒక్కరు తమ వంతుగా డబ్బులు ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన మొక్కలను తమ పేరు మీద నాటాలని, మండలంలోని వివిధ శాఖల అధికారులు సైతం తమ పేర్లతో ఒక్కొక్క మొక్కను కొనుగోలు చేసి ఈ ఎకరం స్థలంలో నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ స్థలంలో వివిధ రకాల మొక్కలు నాటి ప్రజలు ఇక్కడికి వచ్చి సేదా తీర్చుకునేలా ఆహ్లాద కరమైన వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ముందుకు సాగుతున్నారు. సోమవారం ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి తో పాటు, తహసీల్దార్ మంత్రూనాయక్, జడ్పీటీసీ కాశీనారాయణ, వైస్ ఎంపీపీ మధుకర్, తదితరులు విత్తనక్షేత్రంలో పార్కు స్థలాన్ని పరిశీలించారు.